ప్లాస్టిక్ కేన్
ఇంపోర్టెడ్ గా మనుకోవలో జ్ఞాపకు, వాణ్యాలకు, ప్రసిద్ధిగాంచిన ప్లాస్టిక్ కేన్ లక్షణమైన [illegible] ఆన్ని సైజులలో [illegible] తయారు చేయబడుతున్నాయని తెలియ జేయుచున్నాము. మరియు మా ఫ్యాక్టరీలో అలాగాను ప్లాస్టిక్ అర్టికిల్స్, ప్లాస్టిక్ కేన్ టోకుగాను, చిల్లరగాను లభ్యమవుతుంది.
విజయా ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్ : : పిలూరు (ఆంధ్ర)
మా ప్రొడక్ట్స్ కు వ్యాపారప్రముఖులు స్టాకిస్టులు కావలెను

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 97

Narada
నారదా
INDRA PERFUMERY WORKS
P. B. No. 23 KOLAR (MYSORE STATE)

సోమవారం 7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలలో చిన్న సర్దుబాట్లు:

శ్రీ జాదవ్ సుముఖత

సర్వసభ్యసమావేశాన్ని అధిష్ఠానవర్గం వాయిదావేసిన ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 7:

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్యసమావేశము జూలై 12 వ తేదీన జరుగకుండా కాంగ్రెసు కార్యవర్గము నిలుపుదల చేసినది గనుక, ఎన్నికలు అయ్యేవరకు నేను సర్వాధికారిని గనుక చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకోవడానికి నాకు అభ్యంతరము లేదు అని ఎన్నికల అధికారి శ్రీ జాదవ్ పత్రికల వారితో చెప్పారు.

శ్రీ జాదవ్ ఇవాళ మధ్యాహ్నం జరిగే ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరవుతారు. ఎన్నికల తేదీలు మార్చే విషయం ఆలోచించడానికి కార్యవర్గము సమావేశమవుతున్నది.

ఢిల్లీ వెళ్ళిన ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారు మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఇంకా తిరిగిరాలేదు. సభ్యత్వ పరిశీలన సంఘం ఇవాళ సమావేశము కావాలి. కాని దాని అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీ యస్. పి. చంగలాయనాయుడు కూడా చిత్తూరు నుంచి రాలేదు.

కొత్తపద్ధతిలో చిన్న పిల్లలకు లెక్కలబోధన

లండన్, జూలై 7: డోర్సెట్ లోని బ్రిడ్‌పోర్టు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గణితాన్ని స్టాప్ వాచీలు, మైక్రోమీటర్లు, టేపు కొంతలు ఉపయోగించి ప్రయోగాత్మకంగా నేర్చుకుంటున్నారు.

వల్లిబల్లమీద సీమసుద్దతో వేసిన అంకెలను నమ్మటంకన్నా పిల్లలు స్వయంగా లెక్కలను చేయటానికి పాయపడటమే ఇందులోని ఉద్దేశమని ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. పి. జె. పెథెన్ తెల్పారు.

పిల్లలు స్టాప్‌వాచీతో లెక్కపెట్టి 100 గజాలు పడటానికి ఎంత దూరం పడుతుందో చెప్పవలసివుంటుంది. టేపుతోకొలిచి గొట్టంపొడవు ఎంతఉన్నదో చెప్పవలసి వుంటుంది. ఇంకా ఇటువంటి అనేక ప్రశ్నలకు వారు ప్రయోగాత్మక పద్ధతిలో జవాబులు చెప్పాలి. —నాఫెన్]

కాశ్మీర్ కు రైలు మార్గం

అవకాశాల పరిశీలన

శ్రీనగర్, జూలై 5 కాశ్మీరు లోయను తలిమాదేశంతో రైలుమార్గంతో కలపాలనే ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఇవాట విశ్వసనీయంగా తెలియవచ్చింది.

రైలుమార్గాన్ని నిర్మించటంలో సాంకేతికంగా ఎంతవరకు వీలో తెలియజేయాలని ఇటీవల కాశ్మీరులోయలో పరిశోధనలు జరిపివచ్చిన రైల్వేఇంజనీరు నిపుణులు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను సమర్పించారు.

పఠాన్‌కోటనుండి జమ్మూ ఖనిజ ప్రాంతంలోని రైసీకి, ఒక సారంగ గుండా పీర్ పంజాల్ పర్వతంగుండా కాశ్మీరుకు రైలుమార్గాన్ని నిర్మించవచ్చును.

ప్రస్తుతం పఠాన్‌కోటనుండి జమ్మూ సమీపంలోని కటువా వరకు రైలుమార్గాన్ని నిర్మించటానికి పూనుకున్నారు; కటువా నుండి రైలుమార్గం విడదీయి వర్షిమజమ్మూ గాని రైసీకి వెళ్ళింది. ఈ నిర్మాణం చతుర్థ ప్రణాళికలో పూర్తవుతుంది. రు 21 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

పఠాన్‌కోట—కటువా సెక్షను రైలు మార్గం వచ్చేఏడాది రైలు ప్రయాణాలకు తెరువబడుతుం దనుకుంటున్నారు.

చైనా సాయుధబలాల సంఖ్య తగ్గుదల

హాంకాంగ్, జూలై 7: సోవియట్ సహాయం బాగా తగ్గిపోయిన కారణంగా క్రిందటి రెండు సంవత్సరాలలోను చైనా సాయుధబలాల సంఖ్య సన్నగిల్లిందని కోమింటాంగ్ గూఢచార వర్గాలవారు నిన్న యిక్కడ వెల్లడించారు.

కొరియాయుద్ధం తరువాత కమ్యూనిస్టు చైనా బలాల సంఖ్య 2190 వేలకు పడిపోయిందని—చైనా సైనికబలం యింతగా పడిపోవటం యిదే ప్రథమమనీగూడా యీవర్గాల వారు తెలిపారు

చైనావారు తమసైన్యంలోసగభాగాన్ని ఆధునికపద్ధతులలో తీర్చిదిద్దినట్లుమిగతా సగభాగం కొరియా యుద్ధంలో మిగిలిపోయిన పాతకాలపు ఆయుధాలనే ఉపయోగిస్తున్నట్లు యీ కోమింటాంగ్ వర్గవర్గాలవారు తెలియజేశారు.

రష్యన్ సహాయం తగ్గిపోవటం వల్ల చైనా పదాతి బలాలకంటె, చైనానౌకాబలమే బాగా తెబ్బతిన్నదన్నారు.

"చైనా కమ్యూనిస్టులకు యిప్పుడు 2722 విమానాలు ఉన్నాయి. కొరియన్ యుద్ధం నాటికంటే వీటిసంఖ్య దాదాపు సైగాతక్కువ. విడిభాగాలు లభించకపోవటంవల్ల వీటిసంఖ్య త్వరలో యింకా తగ్గిపోవచ్చు." అని యీ వర్గాలవారు చెప్పారు.

కోమింటాంగ్ గూఢచార వర్గాల అంచనాప్రకారం చైనా నౌకాబలం 199 మాత్రమే యుద్ధ నౌకలైనట్లు తెలుస్తున్నది.

టిబెట్‌లో దుర్భరజీవనం

గాంగ్టక్, జూలై 7: టిబెట్‌లో క్షామం తాండవిస్తున్నట్లు ఉత్తర సరిహద్దుల ద్వారా సిక్కింలోకి వచ్చిన టిబెట్లు తెలియజేస్తున్నారు.

కొన్ని కొన్ని తావుల్లో చైనా అధికారులు టిబెటన్ల చేత వెట్టిచాకిరి చేయిస్తున్నారని ముఖ్యంగా రోడ్ల నిర్మాణాని యింకా యితర సైనిక కార్యక్రమాలకు వారిని నిర్బంధించి పని చేయిస్తున్నారనీ వారు తెలిపారు.

పరిపాలన ఖర్చులో 10% తగ్గింపు

రాష్ట్రమంత్రివర్గంనిర్ణయం:రవాణాశాఖలో అప్రెంటిస్లకు ఉద్యోగ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 7: సంక్షేమ రాష్ట్రంలో పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడున్న పరిస్థితిని ఢిల్లీ వెళ్ళినప్పుడు ఎవరినీ పద్ధతైనంతవరకు తీసుకు వెళ్ళగూడదని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము ఇవాళ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతను గ్రీన్ లాండ్సు' లో సమావేశమై తీర్మానించింది.

ఇక సచివాలయంలోను, ప్రభుత్వశాఖల్లోను కాటికి పదివంతులు సిబ్బంది వ్యయం తగ్గించాలనే వుత్తర్వు పరిగా అమలు గావదములేదని చెప్పి దానిని పునఃపరిశీలన చేయాలని నిర్ణయించారు. 1959 నుంచి జరిగిన పెంపులో 10% సిబ్బందిని తగ్గించరని, మొత్తము సిబ్బందిలో 10% పొదుపు, పరిపాలనా వ్యయంలో 10% వ్యయము తగ్గించాలని ప్రభుత్వ అభిప్రాయాన్ని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రవాణాశాఖలో 800 దాకా అప్రెంటిస్లు నిరాణ గావలసివున్నందున వాటి పరిష్కారానికి ఒక ఏడాది పాటు న్యాయశాస్త్ర పరిజ్ఞానంగల ఉద్యోగిని నియమించ నిశ్చయించారు

దురాదాయ, వ్యవస్థల చట్టాల సవరణ బిల్లుకు మంత్రివర్గము ఆమోదించారు.

ఆంధ్రభూమి తనిఖీభాగ్యానికు రెండుకోట్ల బుణానికి రెండేళ్ల పాటు రసీదునికి ఎరువుల వ్యవస్థకు రు 12 లక్షల బుణానికి, గిరిజన అర్థికవ్యవస్థకు రు 5 లక్షల బుణానికి ప్రభుత్వము హామీ ఇవ్వడానికి తీర్మానించారు.

లిస్బన్, జూలై 6: రాజకీయ ఆరోపణలపై తరచుగా లిస్బన్ వైద్యులను నేడిక్కడ అరెస్టుచేసినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెస్ వ్యవహారాలలో చిన్న సర్దుబాట్లు:

అంతరిక్ష యాత్రికురాలు వాలెంటినా తెరెష్కోవా ప్రపంచ మహిళా కాంగ్రెసు ప్రతినిధుల, అతిథుల, వద్ద బహుమతు లందుకుంటున్నది. —యు. పి. ఐ.]

రామచంద్రపురం కర్మాగార సాంకేతిక శిక్షణ కేంద్రం

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ చే ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 7: రామచంద్రాపురంలో హెచ్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్ సాంకేతిక శిక్షణ పాఠశాల ప్రారంభోత్సవము నందర్భమున ప్రయాణీకుల సౌకర్యార్థము ప్రత్యేక ఆర్. టి. సి. బస్సును ఏర్పాటుచేశారు. ఈ బస్సు 8 వ తేదీ ఉదయం 9 గంటలకు గౌలిగూడా, నగర బస్సుస్టాండులో బయలుదేరి రెసిడెన్సీ అవిన్యు, నాంపల్లి, రాణిగంజ్ మీదుగా రామచంద్రాపురం చేరి మరల 12.30 గంటలకు బయలుదేరి తిరిగి వస్తుంది.

ప్రారంభోత్సవము మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌చే 8వతేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షతవహిస్తారు. కేంద్ర భారీపరిశ్రమలమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికూడా పుత్సవములో పాల్గొంటారు.

సాంకేతిక పాఠశాల ప్రారంభంతో ఈకర్మాగారస్థావరలో ఒక ప్రధానకార్యక్రమం పూర్తి కానున్నది. భారీకర్మాగారనిర్వహణకు కావలసిన సుశిక్షిత సాంకేతికసిబ్బంది అవసరాలు దీనితో తీరిపోతాయి.

హైదరాబాద్ విభాగము టెలిఫోన్ఫోన్లు, ప్రహాలోని టెక్నోఎక్స్‌పోర్ట్ సహకారంతో ఏర్పడుతున్నది. తృతీయ ప్రణాళికాకాలంలో ఫాంత్, చెకోస్లేవేకియా ఆర్థికసహాయంతో క్రింద ఏర్పడనున్న నాలుగు భారీపరిశ్రమలలో ఇదొకటి.

300యకరాల విస్తీర్ణములోవున్న ఈకర్మాగారములో 10 పెద్ద వుత్పత్తి విభాగాలు వుంటాయి. వీనిలో స్విచింగ్ పరికరాలు, టర్బోఆల్టర్నేటర్లు, పంపులు తయారుచేస్తారు.

చెక్ ప్రతినిధులతో సంప్రదించినమీదట 12, 25; 55, 100 మెగావాట్ల యూనిట్లలో స్టీంటర్బయిన్‌లు, టర్బోఆల్టర్నేటర్ల ఉత్పత్తికి వీలుగా హైదరాబాద్ యూనిట్ రూపొందించబడింది. ఉత్పత్తిని ద్విగుణము చేయడా కూడా అవకాశము కల్పించబడింది. కేవలం కర్మాగారానికి రు 27.5 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. సంవత్సరానికి 14 కోట్ల రూపాయల నిలువగలంవుత్పత్తి జరుగుతుంది.

ఇల్లాంటి కర్మాగారము నిర్వహణకు శిక్షణ పొందిన సాంకేతికసిబ్బంది వుండాలి. అందువలన సమగ్ర శిక్షణపథకము ఒకటి ఏర్పాటుఅయింది. మొదట్లో చెక్ ప్రతినిధులు డిజైను ఇంజినీర్లకు చెకోస్లోవేకియాలో 24 నెలల శిక్షణను సూచించారు 1962 మేలో 54 గురు ఇంజినీర్లను ఎన్నికచేసి భోపాల్‌లో కొంత శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పూర్తియై 54 గురు నీళ్లు త్వరలోనే చెకోస్లోవేకియా వెళ్లనున్నారు. రెండవజట్టుకు శిక్షణ ఈనెలలో హైదరాబాదులో ప్రారంభమవుతుంది.

ఒక్కొక్కప్రిఫ్టులో 400 మందికి శిక్షణ ఇచ్చుటకు వీలుగా కర్మాగారంవద్దనే శిక్షణపాఠశాలను ఏర్పాటుచేస్తున్నారు. 800 మంది ఇంజినీర్లకు శిక్షణ ఇచ్చే ఆ కాలమువుంది.

పారిశ్రామిక శిక్షణకేంద్రాలలో శిక్షణపొందిన వారికి 18 నుంచి 24 నెలల పాటు ఫిట్టర్లు, టర్నర్లు, ఎలెక్ట్రీషియన్లు, వెల్డర్లు, (డ్రాప్పు) మన్‌లుగాను శిక్షణఇస్తారు. ఇందు నిమిత్తము 1962 డిసెంబరునుండి 36 మంది అధ్యాపకు శిక్షణ పొందుతున్నారు.

పాఠశాలభవనము రెండు అంతస్తులుగా వుంది. వైశాల్యము 24 వేల చదరపుమీటర్లు. 5235 చదరపుమీటర్ల వైశాల్యగల కార్మాగారవుంది. రు 40 లక్షల విలువగల యంత్రపరికరాలను మంజూరుచేశారు. వీనిలో చాలాభాగము రావడము, అమర్చడము కూడా జరిగింది. రు 13.5 లక్షల ఖర్చుతో 400 మంది అభ్యర్థులు వుండటకు వీలుగా హాస్టలువసతి సమకూర్చారు. కర్మాగారం 1965 లో సిద్ధముగా గలదనుకుంటున్నారు.

దేశ పటిష్ఠతకు శక్తికొలది తోడ్పడండి

ఉక్కు సమస్యలు

సుబ్రహ్మణ్యంతో ఉత్పత్తిదార్ల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 6: ఉక్కు సరఫరాలో అడుపు, ఉక్కు ధరల విషయంలో కంట్రోలు తొలగింపు విధానానికి సంబంధించిన సమస్యలను నేడిచట ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని ప్రముఖ ఉక్కు ఉత్పత్తిదార్లు, ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం చర్చించారు.

సమావేశం రెండుగంటలపాటు జరిగింది. సమావేశం పరిస్థితులను వివరించటంగా సాగిందని ఛైర్మన్ అయిన ప్రతిపాదనను వేటాపీ పరిశీలించలేదని తెలిసింది

ఈ విషయాని యింకా విపులంగా తమలో తాము చర్చించుకుని ప్రభుత్వం ముందు తమ అభిప్రాయాలను ఉంచటానికి చిన్నబట్టుగా కూడాటానికి ప్రధాన ఉక్కు ఉత్పత్తిదార్లు అంగీకరించారు. ఇందులో వారు ఉత్పత్తిదార్ల ప్రయోజనాలు మాత్రమే గాక ఉక్కు వినియోగదారు, ఇంజనీరింగు ఉత్పత్తిదార్లు, ప్రణాళికలోని ప్రధాన రంగ, ధరలస్థాయిని సుస్థిరంగా ఉంచాలనే ప్రభుత్వవిధానాని కూడా లెక్కలోనికి తీసుకుంటారు.

సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం గారికి సహాయమంత్రి, శ్రీ ప. సి. సేథీ, శ్రీ వాంచూ, శ్రీ ఎల్. కె. ఝా, హిందూస్థాన్ లిమిటెడ్ అధ్యక్షుడు, శ్రీ ఎం. ఎస్. రావ్, శ్రీ బిరేన్ ముఖర్జీ, శ్రీ ఎస్. ఆర్. పిళ్ళై, శ్రీ జె. ఆర్. డి. తాతా, శ్రీ జె. డి. చోక్సీ, శ్రీ జహాంగీర్ ఘందీ, శ్రీ కె. ఆర్. కె మీనన్ పాల్గొన్నారు.

భారత ప్రధానన్యాయమూర్తి

న్యూఢిల్లీ, జూలై 6 భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా జూలై 29 ను పదవీ విరమణ చేస్తున్నారు. 30 వరకు సెలవుమీద వెళ్ళినప్పుడు, ఆయనస్థానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. కె. దాస్. ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు.

బ్రిటిష్ గయానాలో సమ్మె విరమణ

ఒప్పందం ఏర్పాటు: జగన్ ప్రకటన; బ్రిటిష్ కార్మికనాయకుని మధ్యవర్తిత్వం

జార్జిటౌన్, జూలై 7:

బ్రిటిష్ గయానాలో 77 రోజులుగా జరుగుతున్న సమ్మెను విరమించటానికి అన్ని అంశాలమీద పూర్తి ఒడంబడిక కుదిరినట్లు ప్రధాన మంత్రి శ్రీ చెడ్డీ జగన్ రాత్రి ఒక ప్రకటన చేశారు.

డా॥ జగన్ ప్రకటనకు ముందు, బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ నాయకుడు రాబర్ట్ విల్లిస్, మధ్యవర్తిగా ఒక శాంతిపథకం ప్రతిపాదించారని వార్తలు వచ్చియున్నాయి.

అయితే ఒడంబడిక వివరాలు ఏమిటో యింకా తెలియటంలేదు.

స్థానిక కార్మికమండలి రాత్రి ఏకగ్రీవంగా ఆమోదించిన ఒక తీర్మానంప్రకారం ప్రధాన మంత్రి, తనకింకకుముందు పంపబడిన "వ్యర్థ" సవరణలకు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

మొదట్లో శ్రీ విల్లిస్‌చే ప్రతిపాదించబడి తరువాత డా: జగన్‌చే ఆమోదింపబడిన యీ పథకంలో యీ క్రింది అంశాలున్నాయి.

1. సమ్మెకాలం, ఉద్యోగ విచ్ఛిత్తిగా పరిగణింపబడదు.

2. ఉభయపక్షాల్లోను ఎవరిమీద, ప్రతీకారచర్య తీసుకోవటం జరుగదు.

3. తగాదాకు కారణమైన కార్మికసంబంధాలబిల్లును, తొలిరూపంలోగాని, లేదా సవరించబడిన రూపంలోగాని తిరిగి ప్రవేశపెట్టరు.

4 కార్మిక విషయాలపై ప్రభుత్వానికి, యూనియన్లకు, ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌కు మధ్య సంప్రదింపులు ఏ పద్ధతిలో జరుగవలసిందీ సూచించే ఒప్పందాన్ని నాల్గవ ప్రతిపాదన వివరిస్తున్నది.

త్రివిధ సంఘాలు కార్మికశాసనాలను పరిశీలించి అరు మాసాల్లో నివేదిక సమర్పిస్తాయి.

తొలి వార్తలు

జార్జిటౌన్, జూలై 7: బ్రిటిష్ గయానాలో జాతివైషమ్యాలు పెచ్చరిల్లిన ఫలితంగా ఆఫ్రికన్లు, భారతీయులు సమ్మెను బాగా భంగపరిచి తరలిపోయారు. వీరిక్కడినుంచి వెళ్లిపోయే సమయంలో బ్రిటిష్ సైన్యాలు రోడ్డువక్కన నిలబడి ఉన్నాయి

రక్షణశాఖ అధికారి నేపాల్ మరో 145 మంది బ్రిటిష్ సైనికులు వీరికి మద్దతుగా పంపబడ్డారు.

మధ్యవర్తి ప్రతిపాదనలను ప్రధానిగా జగన్ ఆమోదించటాన్ని బట్టి సమ్మె సోమవారంనాడు విరమింపబడుతుంది.

ఈ ప్రతిపాదనల ప్రకారం ఒక్కొక్క కార్మికునికి రెండువారాల జీతంతో సమానమైన బుణం లభిస్తుంది. దీనిని ఆరునూరాల్లో తీర్చాలి.

ఇదిగా ఉండగా నిన్న డెమరారా విభాగం అంతటా దెబ్బలాటలు మానభంగాలు, గృహదహనాలు విచ్చలవిడిగా చెలరేగినట్లు వార్తలు వచ్చాయి.

ఒక్క జిల్లాలోనే ఎనిమిది యిళ్లు తగులపెట్టబడటం, దుకాణాలు లూటీ కావటం జరిగింది.

జార్జిటౌన్‌కు తూర్పుగామాళ్లో తరతరాలుగా భారతీయులతో పక్కనక్కనే జీవిస్తున్న ఆఫ్రికన్ కుటుంబాలు, మూటాముల్లె తీసుకొని పారిపోవుచున్న నీగ్రో కేంద్రాలు తరలిపోయాయి.

ఇక నీగ్రో కేంద్రాల్లోన్ని భారతీయులు గూడా యిదేవిధంగా వలసపోయారు.

ప్రధాని నెహ్రూ

నంజీగర్, జూలై 7: నంబాల్‌లో రెండు రోజులు పర్యటించటానికిగను ప్రధాని శ్రీ నెహ్రూ నేటిఉదయం విమానంపై ఢిల్లీ నుండి ఇచటి వచ్చారు. వారివెంట కేంద్ర సహాయ వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, కేంద్ర ఆరోగ్యమంత్రి డా. సుశీలాబయ్యలు వచ్చారు.

విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతమిచ్చినవారిలో గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ వారి మంత్రివర్గసభ్యులు, ప్రముఖ అధికారులు ఉన్నారు.

6000 డాలర్లు

అమెరికాలో కుటుంబానికి సగటు వార్షికాదాయం

న్యూయార్కు, జూలై 7: క్రిందటేడు అమెరికన్ కుటుంబాల సగటు రాబడి 6000 డాలర్లు అని జనాభాలెక్కల బ్యూరో ప్రకటించింది.

10,000 డాలర్లకు పైబడిన ఆదాయాలకల కుటుంబాలసంఖ్య 1962 లో 80 లక్షలకు పెరిగింది. (నాఫెన్)

రాష్ట్రపతితో గాల్‌బ్రెత్ గోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 6: అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రెత్ యీ ఉదయం రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను దర్శించారు. శ్రీ గాల్‌బ్రెత్‌కు తోడుగా ఆయన సతీమణిగూడా ఉన్నారు

శ్రీ గాల్‌బ్రెత్ శ్రీమతి గాల్‌బ్రెత్ [illegible] పితరువాత [illegible]

తన బరువుకు 4 రెట్లు బరువు మోసే ట్రక్కు

లండన్, జూలై 7: తన బరువుకు నాలుగురెట్లు బరువును మోయగల బాడర్ అనే కొత్త ట్రక్కును లేలాండ్ మోటారు కంపెనీవారు తయారు చేశారు.

దీనిలో గంటకు 140 మైళ్ళ వేగంతో నడువగల డీసెల్ ఇంజను అమర్చబడింది. ట్రక్కు 24 టన్నుల బరువులో మోటారు బళ్లు వెళ్లేమార్గంపై గంటకు 40-50 మైళ్ళ వేగంతో ప్రయాణం చేయగలదు.(నాఫెన్)

హైదరాబాద్ నీటి సరఫరా

కార్పరేషన్ తీసుకోవాలని స్థాయి సంఘం సిఫార్సు

హైదరాబాద్, జూలై 7: హైదరాబాద్ నగర హద్దుల్లో నీటి సరఫరా బాధ్యతను వాటరువర్క్సు డిపార్టుమెంటునుండి హైదరాబాద్ కార్పరేషన్ స్వాధీనం చేసుకోనున్నారు, సికింద్రాబాద్ డివిజన్‌లో నీటి సరఫరా ఇది వరకే కార్పరేషన్ పరముగా జరుగుతోంది.

కొన్ని షరతులకు లోబడి నీటి సరఫరా బాధ్యతను స్వీకరించవలసిందిగా కార్పరేషన్ సర్వసభ్య సమావేశానికి సిఫార్సు చేయాలని దీర్ఘంగా చర్చించిన అనంతరము స్థాయి సంఘం నిశ్చయించింది.

క్రీడలు

అమెరికన్ మెక్సికి వింబుల్డన్ ఫైనల్

ఆస్ట్రేలియన్ స్టోలేపై ఘనవిజయం

లండన్, జులై 5: అమెరికన్ కాలేజి విద్యార్థి మెక్సీ (వయసు 22 సంవత్సరాలు) వింబుల్డన్‌లో ఏడెనిమిదేళ్ళ ఆస్ట్రేలియా విజయాన్ని నిలిపి, ఆస్ట్రేలియన్ పొడగరి ఫ్రెడ్ స్టోలేను సరాసరి సెట్లలో (9-7, 6-1, 6-4) ఓడించడంద్వారా వింబుల్డన్ సింగిల్స్ టైటిల్ నేబట్టాడు.

మెక్సీకు చెందిన 22 సంవత్సరాల వయసుకల "వాక్" మెక్సీ మిస్సౌరీలోని సెయింట్ లూయిస్‌లో చదువుకొంటున్నాడు. 1955లో టాటీ (ట్రాబర్ట్ (అమెరికా) వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ చేబట్టిన పిమ్మట తిరిగి అమెరికనుకు అంతిమవిజయం సిద్ధించడం ఇదే మొదటిసారి.

రెండునవత్సరాలక్రితం వింబుల్డన్ ఫైనలులో ఆస్ట్రేలియన్ రాడ్‌లేవర్; మెక్సీపై ఓడించివున్నారు.

నేడు ఆ మెక్సీకి మెరీనా క్షమార్హత పెద్ద దౌర్భాగ్యకరం బహుశాకరించారు. అంతర్జాతీయ ఎమెచూర్ టెన్నిస్‌లో ఇదే గొప్ప టోర్నమెంటు.

ఈ సంవత్సరం పోటీలో మెక్సీ నాల్గవ స్థానం (సీడింగ్) పొందారు. నేడు మ్యాచీలో గెలుపొందారు. వారిలో ఎప్పుడూ సీడెడ్ అటగాడుకాదు. ఒక్కసెట్టుఅయినా పోగొట్టుకోడు. ఇంతటి రికార్డు ఇంతకు ముందు ట్రాబర్ట్‌కువుంది.

(ట్రాబర్ట్ ప్రస్తుతం ప్రొఫెషనల్ లాన్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ (టెన్నిస్ కోచింగ్‌కు గవర్నర్ సంఘం) అధ్యక్షుడుగా వుంటున్నారు. మెక్సీ ఏ ఆసక్తులకి తీసుకొనబడునో అట్టి ట్రాబర్ట్ ప్రకటించాడు.

రష్యాకు భారత మల్ల ప్రవీణులు

న్యూఢిల్లీ, జూలై 6: భారత్ సోవియట్ సాంస్కృతిక సంబంధాల వృద్ధి కార్యక్రమం కింద భారత కుస్తీ జట్టు ఒకటి రష్యాలో పర్యటించి సోవియట్‌లతో పోటీ చెయ్యనున్నది.

భారత జట్టుకు క్రిందివారు ఎన్నికైనారు:

మాల్యా, ఓస్మాన్‌ఖాన్, ఉదయ చంద్, రాందాస్, నజ్జాన్‌సింగ్, మారుతి మానె, శ్రీపతి కన్నుత, భీంసింగ్.

నాయకుడు: సుర్జిత్ సింగ్ మజీథియా,

మద్రాస్ ఫుట్‌బాల్ పోటీలు

మద్రాస్, జులై 7: నేడిక్కడ మద్రాస్ ఫుట్‌బాల్ అసోసియేషన్ టీము (ఫుట్‌బాల్) టోర్నమెంటులో బెంగుళూరు టీము ఎస్.డి. జి. (బెంగుళూరు) రాయపేట యునైటెడ్ టీమును 10-0 గోలుతో ఓడించి క్వార్టర్ ఫైనలులో ప్రవేశించింది.

అంతకుముందు వెల్లింగ్టన్‌టీము ఎస్. ఆర్. సి., దక్షిణరైల్వేపై 3-0 గోలుతో గెలుపొందింది.

బర్మింగ్‌హామ్ టెస్ట్

బర్మింగ్‌హామ్, జులై 7: ఇంగ్లండు వెస్ట్-ఇండీస్‌ల మూడవటెస్ట్ క్రికెట్‌పోటీ వర్షం అంతరాయం కలిగించింది. నేడు (మూడవరోజు) ఆట ముగిసేసరికి స్కోరు యిలా వుంది:

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్-216.

వెస్ట్ ఇండీస్; మొదటి ఇన్నింగ్స్-వాలుగు వికెట్లకు 110.

రాష్ట్రవార్తలు

సంస్థల, నిర్వాహకుల లక్ష్యవిమర్శ తగదు

మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి హితవు

బందరు, జులై 4: సంస్థలను, వాటి నిర్వాహకులను విమర్శించటం మంచిదికాదు, మంచివి చేసేవారు ఈవిమర్శలను పట్టించుకోరాదు. అని దేవాదాయ ధర్మాదాయమంత్రిణి శ్రీమతి టి.ఎస్. సదాలక్ష్మి మొన్న మాదవరంలో సెంట్ పీటర్స్ విద్యాసంస్థల ఆవరణలో సెంట్ పీటర్స్ పాఠశాల విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ చెప్పారు.

హైస్కూలు భవనంలో కొత్తబ్లాకుకు పారంభోత్సవం, బాలుర హాస్టలు భవనానికి శంకుస్థాపన మంత్రిణి జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె ఇంకా ఇలా అన్నారు: "హరిజన, వెనుకబడినజాతులకు చెందిన 350 మంది బాలబాలికల వసతిగృహం నిర్వహించటం సామాన్యమైన విషయంకాదు. ఈసంస్థ అధినేతలు శ్రీ బి. పి. వి. రత్నం దంపతులు, వారికుటుంబంఅంతా ఈ సంస్థకు సేవచేయటం ఎంతో అవసరం కల్గిస్తున్నది. శ్రీ రత్నం ఈ సంస్థకు ఏ అభివృద్ధి కార్యక్రమం అవసరమైనా తమ జన్మదినంనాడే పరచటం, నేడు వారు జన్మించినతోజరావటం మరింత సంతోషం. ప్రభుత్వం శిక్షణ నిస్తున్న గ్రామాలకు వరిపోయే: లేకంటే అదనంగా 60 మందిని పోషిస్తున్న శ్రీ రత్నం దంపతులను, వారి కుటుంబం చేస్తున్న త్యాగాలను అభినందిస్తున్నాను.

"ఏవైనా సంస్థలు నిర్మాణాత్మకమైన విధానంలో నడిచినప్పుడు, అప్పుడప్పుడు అధికార్లనల్ల చిక్కుజటకలిగినా వారు వెళ్లవలసిన నాత యుధిష్ఠి పోందుతాయని" తూర్పు కృష్ణా విద్యాశాఖ అధికారి శ్రీ పి. నాగేశ్వరరావు చెప్పారు.

"ఈసంస్థలు నిర్వహించుతున్న శ్రీ బి. పి. వి. రత్నం దంపతులను అభినందిస్తూ ఈతంటాటి సంస్థలకు ఆశిన గ్రాంటులు ప్రభుత్వం ఇచ్చి సహాయపడటం ధర్మమని" శ్రీ కనకవల్లి ఆంజయ్య, నాయుడు నాగేశ్వరరావు అన్నారు.

ప్రథమంలో మంత్రిణికి సంస్థ అధినేతలు స్వాగతపత్రం సమర్పించారు. పాఠశాల కరస్పాండెంటు శ్రీమతి బి. రత్నమ్మ తరఫున ప్రధానోపాధ్యాయులు శ్రీ రత్నం ప్రసిస్ వినతిక సమర్పించారు.

శ్రీ బి. పి. రత్నం ప్రసంగంలో తాము ఈ సంస్థను స్థాపించినప్పుడు ప్రభుత్వ అనుమతిలేదని, అయినా సర్వహాచెందక వలు సహాయాలవల్ల దీనితో నడపాలని కృషి చేస్తున్నామని; ఆగస్టు 15 నాటికి సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ స్కూలు ప్రారంభించటం విధిగా జరిగితీరుతుందని అన్నారు అనంతరం వందన సమర్పణ చేశారు.

మంత్రిణి గౌరవార్థం తేనీటివిందు, వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

పరంగల్లు జిల్లాలో పంచదార కరవు

వరంగల్లు, జూన్ 25: వరంగల్లు జిల్లాకు 'పంచదార కోటా' (నమ్మతం నెం ఒక్కంటికి 190 టన్నులు ఏర్పాటు అయివున్నదనీ, జిల్లాలో సగటున వాడకం నెలకు 340 టన్నులు ఉన్నదనీ, జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసచారిగారు ఆంధ్ర పత్రికవిలేఖరికి చెప్పారు.

జిల్లాలో పంచదార అవసరం దృష్ట్యా కోటాను 380 టన్నులకు పెంచమని ప్రభుత్వాన్ని తాము కోరినట్లు ఆయన చెప్పారు.

కావలసిన మేరకు కోటాను పెంచకపోయినప్పటికీ, ఇప్పుడు 190 టన్నులను 4 గురు హోల్‌సేల్ వ్యాపారస్థులు సుమారు 200 మంది చిల్లర వర్తకుల ద్వారా జిల్లా మొత్తానికి సంపిణీ అమ్మకాలు జరుగు ఏర్పాట్లు చేసినామనీ, వరంగల్ నగరంలోనే 134 మందికి చిల్లర అమ్మకానికి లైసెన్సు లిచ్చామని కలెక్టర్ అన్నారు.

వాస్తవంగా జిల్లా అవసరమెంతో తేల్చి 380 టన్నులు కావాలనుకుంది కలెక్టర్ వ్రాసినా, 190 టన్నులకుమించి పంచదార కోటా ఇవ్వనందున నెలకు 12 రోజులు పంచదార దొరకక జనం ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజులలో ఒక కిలో పంచదార రెండు రూపాయలు చెల్లిస్తామన్నా లభించకుండా పోతోంది.

నిర్ణయించిన ధరల్కు నెలలో ఏ నాలుగైదు రోజులో అమ్మకంచేసే కోటా అయిపోయిందంటున్నారు. టోకు వ్యాపారులవద్ద నిలవవున్నా, తాము చిల్లరగా అమ్మటానికి వీలులేదు కనుక అమ్మబాలమంటున్నారు.

మార్కెటులో పంచదార కనుపించక పోయినా, బ్లాక్‌మార్కెటులో కావలసిన వారికి లభిస్తూనే ఉన్నది. ఒక వైపు చాలినంత కోటా లేక పోవటం, ఉన్న కోటా సరుకును సగానికి సగం బ్లాక్ మార్కెటుకు తరలించటంవల్ల లేనిచోట్ల లేకపోగా ఉండాల్సిన చోట్ల కృత్రిమ కొరతం ఎదురవుతున్నది.

ధూల్‌మిట్ట వాగునీరు ధర్మసాగర్‌కు సరఫరా

వరంగల్ నగరానికి మంచి నీటిని సప్లయి చేసేందుకు "ధూల్‌మిట్ట" వాగు నీటిని ధర్మసాగరం చెరువుకు గొనితెచ్చే పథకాన్ని సర్వేచేసి నివేదిక సమర్పించనని ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు.

చలివాగు ప్రాజెక్టునుండి వరంగల్ నగరానికి నీరు తెచ్చేందుకు సర్వే చేయించగా ఈ పథకానికి మూడున్నర కోట్లు ఖర్చు అవుతుందని తేలిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఈ చలివాగు పథకానికి బదులుగా ధూల్‌మిట్టవాగు పథకాన్ని సర్వే చేయటాన్ని ప్రభుత్వంఆదేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

ధర్మసాగరం చెరువు సమీపంలో 24 అంగుళాల పైపును వేసేందుకు రైతులు ఒక మైలు భూమిని ఇవ్వనందున, ఆ భూమిని భూస్వాధీన చట్టం ప్రకారం స్వాధీనం చేసుకొన్నామని కూడ కలెక్టర్ చెప్పారు.

అమ్మకం పన్నుపై అపరాధం విధింపు

బందరు సభలో జి ఎస్. రాజు విమర్శ

బందరు జూలై 3: అమ్మకం పన్నుసవరణ లోని 7 రెట్ల అపరాధపు పన్ను నిధింపవారథనే నిబంధన నాకు నచ్చలేదు. లోగడ ఒకటిన్నర రెట్లు ఉండేది; దీని రెండు రెట్లుకు పెంచి పన్ను, కాని అపరాధపు పన్నునిధింపును 7 రెట్లు చేయడం అన్యాయం, అని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి ఎస్. రాజు అన్నారు.

గత ఆదివారం ఇక్కడ టోకు వ్యాపారులు, కమీషన్ వర్తకుల సంఘం సన్మాన సభకు అధ్యక్షత వహించిన సందర్భంగా మాట్లాడుతూ శ్రీ జి. ఎస్. రాజు ఇంకా యిలా అన్నారు:

"అపరాధపుపన్ను విధింపు విషయం శాసనసభ పార్టీ నాకు కుటిలో చర్చిస్తాను అమ్మకం పన్ను బిల్లుగాని మరియు బిల్లు అయిన ముందుగా పార్టీ సమావేశాలకు రాజకీయ అసెంబ్లీకి వెళ్లదు. పార్టీ సమావేశములో శాసన సభ్యులతో మీకు కలిగే చిక్కులను వివరించుతాను. అమ్మకం పన్ను శాఖ ఏర్పాటుచేసిన ఆదిశ్రీ కేంద్రాలవల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. దీనివల్ల వర్తకులకు యిబ్బందులుగురుతుంది. ఈ కేంద్రాలల్లో కొందరు ఇన్స్పెక్టరులు అవినీతికి పాల్పడుతున్నారని విన్నామనుగాని, దీనిలో నిజమెంతో తెలియదు. నిర్బంధంగా వర్తకులంతా పేర్లు రిజిస్టరు చేసుకోవలెనన్న విషయంలో కొద్ది పాటి వ్యాపారం చేసుకునే వారిని ఇబ్బందులకు గురిచేయకుండా చూస్తాను. అభివృద్ధి పథకాల విషయంగురించి కృషిచేస్తాను. అభివృద్ధి పథకాల విషయం లోగడ ఆర్థిక మంత్రిగా శ్రీ పి. వి. జి. రాజు వున్నకాలంలో వారిని విజయవాడలో కలుసుకుని, పరిస్థితి యథారీతి చూపినపుడే కలిగి, జరుగుతున్నదని విశదీకరించాను. ఉత్పత్తిదారులు నుండి ధృవ పత్రం కావాలని కోరితే, ఆదిగంగా ఇరు యివ్వాలని చట్టంలో లేదు. వర్తకులు సరుకు తెప్పించేటప్పుడు సెట్టీతోపాటు ఈ ధృవపత్రం పంపటమేగాక, సీలుచేసిన బస్తాలు పంపేట్లు చూడాలని ఈ పద్ధతి అరికోయడానికి చిల్లర వర్తకులపై చర్య తీసుకోవలదని కోరటం జరిగింది. పెంచిన ధర బస్తా అమ్మిట్టయితే రు 114 లకు పచ్చేలాభం రు 2 వే. కాని అదాయపుపన్ను శాతం 18 శాతం లాభం పై పన్ను విధించుతున్నదని నిజమైతే అంతకంటే అన్యాయం లేదు నిజాయితీతో వ్రవర్తించే అధికారులకు వర్తకులకు చిక్కులున్నాయి. వర్తకులంటే ప్రభుత్వానికి సానుభూతి తెలియనిది నిజంకాదు, నిజంగా ప్రభుత్వం. మీ సలహాలు చేయదగ్గ సహాయం వాళ్లు జరగాల్సివుండే నాకు తెలియజేస్తే తప్పక చేస్తాను."

రిటైర్డు సి. టి పి. శ్రీ కె. విశ్వేశ్వరశర్మ సభను ప్రారంభించారు. కార్యదర్శి శ్రీ కొల్లూరి రామకృష్ణరావు నివేదికను చదివారు. శ్రీ నాయుడు వాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా అమ్మకంపన్ను సవరణబిల్లు లోపటంవల్లనే రాష్ట్రవ్యాపితంగా ఆందోళన జరుగుతున్నదన్నారు. అమ్మకంపన్ను చట్టం తయారు చేసేటప్పుడు చిన్నవర్తకుల విషయం ఆలోచించనందువల్లనే "పన్నుతం ఈ చిక్కులు ఏర్పడుతున్నాయని శ్రీ గుండా రంగనాయకులు (అడ్వకేట్) అన్నారు. శ్రీయుతులు కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు, గాదిరెడ్డి బ్రహ్మయ్యనాయుడు తదితరులు వెంకట్రావు, బూరగడ్డ నిరంజనరావుగార్లు ప్రసంగించారు. సంభాషణకులు శ్రీ కాశీపల్లి శ్రీ రామశాస్త్రి మాట్లాడుతూ, చట్టాలు అమలుకు వర్తకులు, అధికారులమధ్య అనాభావ సంబంధము ఆవసరమన్నారు. సంయుక్త కార్యదర్శి శ్రీ దిటకుర్తి అచ్చతరావు వందనసమర్పణ చేశారు. అనంతరం ప్రణాళిక ఫిలింప్రదర్శన జరిగింది.

బందరులో వర్తకుల హర్తాళ్

కలెక్టరు హామీపై విరమణ

బందరు, జూలై 4: మొన్న మధ్యాహ్నం నుండి హర్తాళ్ చేసున్న స్థానిక టోకు కమీషన్ వర్తకులు కలెక్టరు ఇచ్చిన హామీ ఫలితంగా నిన్న హర్తాళ్ ను విరమించి అంగళ్ళు తెరచారు.

వడ్లమన్నాడుకు చెందిన రివిన్యూ ఇన్స్పెక్టరు రాజనం 1 వ తేదీ రాత్రి స్థానిక వర్తకుని షాపును తనిఖీచేయాలన్నారట. అందుపై వర్తకుని సంఘాధ్యక్షుడు ఇన్స్పెక్టరును అధికార దృష్టివద్రం కోరాడట. అందుపై ఆ ఉద్యోగి వర్తకుని కించపరచే విధంగా ప్రవర్తించాడట. అందుకు నిరసనగా మొన్నమధ్యాహ్నం నుండి వర్తకులంతా అంగళ్ళు మూసివేసి హర్తాళ్ జరిపారు. నిన్న ఉదయం జిల్లాకలెక్టరును కలుసుకొని తమ బాధలు వివరించుకున్నారు. ఇకపై ఎవరైనా అధికారి ప్రతికూల పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో తనిఖీకి వస్తే వస్తేడు తమ అరికార దృష్టిపథం చూపి ఏర్పాటు చేస్తామనీ, వర్తకులు కూడ అధికారులతో సహకరించాలని కలెక్టరు చెప్పారని వర్తక సంఘం ప్రతినిధి తెల్పారు.

కల్తీపప్పు అమ్మిన సరోజానికి జుల్మానా

రాజంపేట, జూలై 6: స్థానిక వ్యాపారస్తులు ఒకరు కల్తీ లంకపప్పు అమ్మిన నేరానికాను రాజంపేట ఆహారం ఇన్స్పెక్టరు శ్రీ వి. రామనాథులు కేసు నమోదు చేశారు. ఎందరూ ఒకటుర్నాసు మేజిస్ట్రేటు శ్రీ సి. బి. దొరపతి ఈకేసును విచారించి ముద్దాయికి 157 రూ జుల్మానా విధించారు. (స్వ. వి.)

సినిమా ప్రపంచం

ఛేంబర్ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, జులై 3: ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి శ్రీ పి. సుబ్బారావు ఇలా తెలియజేయుచున్నారు.

"1962 సంవత్సరంలో 'ఆంధ్రప్రదేశ్ సినిమా రూల్స్' ప్రకటించింది. ఈ రూల్స్ ప్రేక్షకుల దృష్ట్యా గాని, ప్రదర్శకుల దృష్ట్యాగాని సౌకర్యము కలుగునట్లుగా లేవు. సినిమా వ్యాపారం దెబ్బతినేందుకు దోహదం కలిగించే విధముగా ఉన్నవి. అవిధముగా జరిగే నష్టముతో పల్లె ప్రాంతములందలి టూరింగ్ సినిమా హాలులే గాక పర్మనెంట్ థియేటర్లకు కూడా ప్రేక్షకులకు వినోదం కలిగించే అవకాశం లేకుండా పోతుంది. పట్టణములలో రోజురోజుకు పెరుగుతున్న జనసంఖ్య కారణంగా అదనపు హాలులను నిర్మించవలసి యున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఫిలిమ్ పరిశ్రమ చాలా ముఖ్య పరిశ్రమ. ఈ నాడు ఆ పరిశ్రమ అభివృద్ధి సినిమాహాలుల అభివృద్ధిపై ఆధారపడివుంది. ప్రభుత్వానికి ఈ చలన చిత్ర పరిశ్రమ ద్వారా సంవత్సరమునకు సుమారు కోటి రూపాయలు జేజేలం వినోదపు పన్ను వలన లాభిస్తోంది. అయితే ప్రభుత్వంవైపు నుండి మన తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ఏ ఇతర పరిశ్రమకు ఉన్నటువంటి ప్రోత్సాహం లేదు సరికదా, దానిని దెబ్బతీసే విధంగా ఈ 1962 సినిమా రూల్స్ రూపొందించబడినవి. అందువలన ఆంధ్ర ఫిలిం ఛాంబర్ చేసిన కృషి ఫలితంగా శ్రీ ఎస్. పి. సబూరూ (పోలీస్ కమిషనర్, హైదరాబాద్) అధ్యక్షతన 11 గురు సభ్యులతో ఒక కమిటీ జూన్ 29 వ తేదీన సమావేశమయి ఈ రూల్స్‌నందు చేయవలసిన మార్పులు గురించి ఒక రిపోర్టు తయారుచేసింది. ఈ రిపోర్టును ప్రభుత్వం పానుభూతితో పరిశీలించి, తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి, ప్రేక్షకులకు వినోదాన్ని కలుగజేసే అవకాశం, అభివృద్ధి చెందుటకు తగు ప్రయత్నములు చేసి, పరిశ్రమాభివృద్ధికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము.

* * *

కళాకారులకు సన్మానం

గుంతకల్లు, జూలై 3: శ్రీ రామా అమెచ్యూర్స్‌వారు స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో గత నెల 24 న "సరస్వతీ చైతన్య" బిరుదాంకితులైన కవి, నాటక రచయిత శ్రీ రాధామోహన్‌గారిని దుశ్శాలువతో సత్కరించి సన్మానించారు: వీరు వ్రాసిన పద్రెండు నాటికల్లో తమ్మరుసు, మహారథి కర్ణ, వృద్ధ రాజ అడుగుజాడలు, శేషజీవులు మున్నగునవి వివిధ పోటీలలో పెక్కు బహుమతు లందుకొంటేమే గాక, విశేష ప్రజాదరణను పొందాయి. ఇదే సందర్భంలో పుర ప్రముఖులు శ్రీయుతులు మటం శివారెడ్డి, కొనకొండ్ల తిమ్మప్ప, చాలాల నరసింహారెడ్డి, జాఫర్ సాహెబ్ ప్రభృతులు సమిష్టిగా ఆంధ్రనాటక రంగ పునరుద్ధరణ ప్రయత్నాలు అవసరమని విశదీకరించి "దేవదాసు" లోని సుబ్బలక్ష్మి పాత్రలో అవిరళ కృషి సల్పిన శ్రీయుత వజ్రకరూరు సుప్రసిద్ధగారిని సువర్ణ కంకణ ప్రదానంతో సన్మానించారు. సన్మాన సభకు శ్రీ జి. సీతారాములు అధ్యక్షత వహించారు.

శ్రీ రామా అమెచూరస్ కార్యదర్శి శ్రీ జి. నాగశయనం "సమాజం 1943 లో ఉద్భవించి నేటివరకు నాటకాల నెన్నింటినో ప్రదర్శించి దన్నారు. ఈ సమాజానికి "మహామంత్రి తిమ్మరుసు" చిత్ర నిర్మాతలు తమ చిత్రం తాలూకు విలువైన కాస్ట్యూమ్స్, స్టేజి కవరుమైన కొంత కొత్త సామగ్రి నందజేశారని" చెప్పారు.

ఉన్నత పాఠశాల ఆంధ్ర ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాసాచారి తమ ఉపన్యాసంలో "సన్మానం" అంటే బంగారపు ముద్దలు, రజతపాత్రలు, డబ్బు కాక, ఒక కళాకారుని పట్ల పదినుండి వ్వాదయాలలో పేరుకున్న అభిమానాన్ని బహిర్గత మొనర్చటమే నని పేర్కొన్నారు. సన్మానితులు నాయి చితరీతిని కృతజ్ఞత చెప్పుకున్నారు. అనంతరం రామా అమెచ్యూర్స్‌వారు "మహారథి కర్ణ", "తిమ్మరుసు" నాటికలను ప్రదర్శించారు. ఈ రెంటిలోనూ శ్రీయుతులు ఎ. బలరాం, సి. వి. రామమూర్తి, ఎస్. వీ. గని, జి. వి. సామి, శ్రీమతి సీతారామమ్మ మున్నగువారు పాల్గొన్నారు. వీటిని శ్రీయుతులు జి. ఎస్. రాము, జి. నాగశయనంగారం దర్శకత్వం పర్యవేక్షణల క్రింద ప్రదర్శించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

120 గా॥ సారాపూట స్వాధీనం

41 మంది అరెస్టు

కాళహస్తి, జూలై 4: తిరుపతి అసిస్టెంట్ (ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ కె. శామలాలు, నగరి, పాలమంగలం, నారాయణవనం, మాంచేడు, ఈదిగువర్లి, పాకాల, బిజేపల్లి గ్రామాలపై దాడులు రిపి 120 గ్రాములు సారాపూట, 6 గ్యాసులు పాలా స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా 41 మందిని అరెస్టుచేసి వారిపై పదునిషేధ చట్టంక్రింద ఛార్జిషీటు దాఖలుచేశారు. ఈ దాడులలో పుత్తూరు, చంద్రగిరి ప్రొహిబిషన్ సబ్-ఇన్స్పెక్టరు తమ సిబ్బందితోపాటు ముగురిని అరెస్టుచేశారు, నాటుసారా అమ్మకాన్ని ఒక యువకుడు ఒక స్త్రీనికూడా అరెస్టు చేశారు. (స్వ. వి.)

కాకినాడకు మంత్రి శ్రీ ఎ. సి. ఆగమనం

కాకినాడ, జూలై 5: ఇరిగేషన్ విద్యుత్ శాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడకు వచ్చారు. పార్టీ చీఫ్ శ్రీ ఎం. వి. కృష్ణరాజు ఆయనవెంట వచ్చారు కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికల సందర్భంలో మంత్రి ఇక్కడికి వచ్చారన్నవార్త కాంగ్రెసు వర్గాలలో సంచలనానికి కారణమైంది. (స్వ. వి.)

విశాఖపట్టణం కేంద్రంలో నౌకాదళశిక్షణలో ఉత్తీర్ణులైన విద్యార్థుల విన్యాసాన్ని—శ్రీ సాగి సీతారామరాజుగారు తిలకిస్తున్నారు.

క్రుశ్చేవ్‌పై చైనా కత్తి

125 పేజీల విమర్శ గ్రంథం ప్రకటన

బెర్లిన్, జులై 5: శ్రీ క్రుశ్చేవ్‌ను తెగనాడుతూ శ్రీ మావోత్సేటుంగ్ విలువైన తూర్పుజర్మనీలో 125 పేజీల గ్రంథాన్ని వెలువరించినట్లు గా. ఈ గ్రంథం తాలూకు లక్ష కాపీలు రహస్యంగా రష్యదేశ లో పంపిణీచేయబడినట్లు తూర్పుబెర్లిన్ కమ్యూనిస్టు వర్గాలవారు పేర్కొంటున్నారు. మాస్కోలో మంతనాలు ప్రారంభం కానున్న సమయంలోనే ఈ పని జరిగింది. అందువల్ల ఇప్పుడు తూర్పు జర్మనీలోని చైనా దూతలపై గట్టి నిఘా ఏర్పాటు చేయబడింది.

ఈ కరపత్రంలో చైనా శ్రీ క్రుశ్చేవ్‌ను సిద్ధాంత విద్రోహి టిటోతో సరాగాలుసాగిస్తున్నట్లు, టిటో ముఠాను అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనికి తీసుకురావాలని ప్రయత్నించేస్తున్నట్లు నిందించింది. "ఇట్టి లటలను చైనా సహించదు. విడుపులేని పోరాటం సాగిస్తుంది." అని హెచ్చరించింది.

మార్క్సిస్టు లెనినిస్టు పంథాను ఎదిలిపెట్టి, సోషలిస్టు భిలిగాన్ని నాశనం చెయ్యడానికి కమ్యూనిస్టు దేశాలపై సామ్రాజ్యవాదులు దాడి చెయ్యడంలో సహాయ పడటానికి పూనుకుంటున్న నాయకుడు ఎవరైనా సరే, అతనిని నాశనం చెయ్యాలిసిందే అని గూడా ఈ గ్రంథంలో చైనా పేర్కొన్నది.

ఆటువంటి వ్యక్తి నాయకుడుగా వుండటానికి తగడు అని ది.

స్టాలిన్‌ను గురించి శ్రీ క్రుశ్చేవ్ వ్యక్తి పూజకు పూనుకుంటున్నాడని, "ఈ క్రుశ్చేవ్ అనేవాడు వట్టి పని మాలినవాడు, సోషలిస్టు, సిద్ధాంత విద్రోహి, మాకావాగి, కుట్రదారుడు, విచ్ఛిత్తిదారుడు" అని గూడా కొంత తిట్టిపోసింది శ్రీ క్రుశ్చేవ్‌ను గూర్చి ఇరులోవుంది.

వైద్యంలో ప్రీప్రొఫెషనల్ కోర్సు

మైసూరు ప్రభుత్వ వివరణ

బెంగుళూరు, జూలై 3: మెడిసిన్‌లో ప్రీప్రొఫెషనల్ కోర్సుపదువదలవేసారుమైసూరు సెకండరీ ఎడ్యుకేషన్‌వారు జరిపే హయ్యర్ సెకండరీ పరీక్షయందు తప్పక ఉత్తీర్ణులయి వుండాలి. లేదా ఈ పరీక్షలో సమానమైనదిగా మైసూరు విశ్వవిద్యాలయంచే గుర్తించబడిన పరీక్షయందైనా ఉత్తీర్ణులై వుండాలి. అయితే హయ్యర్ సెకండరీ పరీక్షకు సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులైన వారి విషయం యూనివర్సిటీ సిండికేట్ ఆమోదానికి లోబడి వుంటుంది. అని మైసూరు ప్రభుత్వము మెడిసిన్‌లో ప్రీప్రొఫెషనల్‌కోర్సు లో విద్యార్థుల ప్రవేశార్హతకు సంబంధించిన పరిస్థితిని వివరించింది.

ఇంకా క్రిందివారు మెడిసిన్‌లో ప్రీప్రొఫెషనల్ కోర్సులో చేరుటకు అర్హులు. (1) మైసూరు యూనివర్సిటి పి. యు. సి. పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. అయితే ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, బయాలజీ సబ్జెక్టులలో కనీసము రెండింటినైనా ఆప్షనల్ సబ్జెక్టులుగా చదివి వుండాలి. (2) పి. యు. సి పరీక్షకు సమానమైన ఇతర యూనివర్సిటీలపరీక్షయందు ఉత్తీర్ణులై వుండాలి. అయితే యూనివర్సిటి సిండికేట్ ఆమోదము పొందాలి. కర్నాటక మెడికల్ కాలేజికి సంబంధించినంతవరకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ (గ్రూపులో కర్నాటక్ యూనివర్సిటీ పి. యు. సి. పరీక్షయందుగాని, దానికి సమానమైన ఇతర యూనివర్సిటీలపరీక్షయందుగాని ఉత్తీర్ణులై వుండాలి. అయితే ఇతర విశ్వవిద్యాలయాల విద్యార్థులు కర్నాటక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌నుండి అర్హత సర్టిఫికేట్‌ను పొంది మాసెట్టాలి.

లక్ష బిల్వార్చన మహోత్సవం

నారాయణవనం, జూలై 7: చిత్తూరు జిల్లా, పుత్తూరు తాలూకా నారాయణవనం సమీపంలో అరడానాది దక్షిణతీరంలో వేంచేసున్న, శ్రీ కామాక్షీసమేత కైలాసనాథేశ్వరస్వామి వారికి ఆగస్టు 3 వ తేదీ మొదలు 5 వ తేదీవరకు లక్ష బిల్వార్చన మహోత్సవం జరుగుతుంది. 2 వ తేదీ రాత్రి ప్రతి రోజూ వేదపారాయణం, తేవారభజనలు, 4 వ తేదీ రాత్రి శ్రీ నెల్లూరాతం లక్ష్మీనారాయణయ్యచే పౌరాణికగాన కాలక్షేపము జరుపబడును.

లక్ష బిల్వార్చన కమిటీ అధ్యక్షుడు శ్రీ కృష్ణం రాజశేఖరయ్య భక్తులు. ప్రత్యేక పూజలు, భక్తులకు మూడు పూటలా అన్నదానము, సర్వజనులకు సర్వదర్శనము ఏర్పాటు చేస్తున్నారు.

ఆకాశవాణి

[తిరుచిరాపల్లి వార్తలు: ఉ॥ 6; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, జూలై 9

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సంగీత ముక్తావళి 7-15 పద్మతాండవం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 భక్తి సంగీత 7-35 రంగమంజరి 8-15 విజయవాడ వరకు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యసంగీత 1-40 హిం. వా. 2-00 బి వరకు 2-10 ఉ. వా. 2-20 బి వరకు 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-20 సినిమా సంగీత 6-30 నగరవాణి నగర శ్రోతలకు 7 15 కన్నడ శ్రోతలకు 7-30 బి వరకు 7-45 తెలుగు వార్తావాహిని 8-00 శ్రోతల కోరిన పాటలు 8—30 వయోజన విద్యార్థుల 8-55 నేటి ముఖ్యాంశాలు 9 15 ఉ. వా. 9-30 హిందీ (విజయవాడనుండి రిలే) 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-10 ఎ వరకు 12-10 గాత్రకచ్చేరి 12-30 ఎ వరకు 2-00 వాతావరణ

సహకారోద్యమంలో ప్రభుత్వ జోక్యం కూడదు

ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 6:

సహకారోద్యమ రంగంలోకాని, ప్రభుత్వ సంస్థల నిర్వహణ విషయంలోకాని ఆయాశాఖలు విశేషజోక్యం కల్గించుకోవటాన్ని తుదముట్టించాలని ప్రధాని శ్రీ నెహ్రూ కోరారు.

వారు నేడు అంతర్జాతీయ సహకార సమాఖ్య ఏర్పాటుచేసిన 41 వ అంతర్జాతీయ సహకార దినోత్సవ సమావేశంలో మాట్లాడుతూ ఈ విజ్ఞప్తి చేశారు.

సహకారోద్యమంలో (రష్ట్రి) ప్రభుత్వం జోక్యం కల్గించుకోవటంవల్ల సహకారవిధానం యొక్క వునాది బలహీనం కాగలదని అది అభివృద్ధిచెందే అవకాశం వుండదని వారు తెల్పారు.

సంఘాల, సభ్యుల యివ్వటం తప్పించి ఇంకేవిధంగాను రష్ట్రం జోక్యం కల్గించుకోకపోతే సహకార స్వరూపానికి బలమైన వునాది ఏర్పడుతుందని వారు తెల్పారు.

ప్రభుత్వ జోక్యానికి ఆస్కారానికి సోషలిజంలో తమకు నమ్మకంఉండటం ఈ ఉద్దేశానికి విరుద్ధమైన దేమీకాదని వారన్నారు. స్వలాభపరులైన ప్రయోజనాలకు నానాటికీ బలం చేకూర్చటం మంచిది కాదని దానిని అరికట్టటం అవసరమని తమకు సమకాలంలోఉన్న విశ్వాసానికి ఇదొక ముఖ్య కారణమని వారు చెప్పారు.

ప్రభుత్వరంగంలోకూడా సర్వ సామాన్య విధానాల విషయంలో ప్రభుత్వం ఆ సమాజాన్ని కలగియున్నప్పటికీ ఆ సంస్థ నిర్వహణలో ప్రజలకు స్వాతంత్ర్యం ఉండాలని వారు తెల్పారు. ప్రభుత్వం, శాఖలు ఎక్కువగాజోక్యం కల్గించుకోకుండా క్రమేపీ విరాలిచ బడుతున్నది. ప్రభుత్వం అధికంగా జోక్యం కల్గించుకోవటం సామర్థ్యం కొరవడటానికి, జాప్యానికి దారి తీస్తున్నది.

ప్రపంచం జాతీయంగాలేక అంతర్జాతీయంగా అనుభవిస్తున్న క్లేశాలు పెక్కింటికి సహకారం మందులాంటిదని శ్రీ నెహ్రూ తెల్పారు. ప్రపంచం సజీవంగా నిలబడాలంటే ప్రపంచ మంతటా ఒక క్రమపద్ధతి నిర్వహణ. అందుకు వివిధదేశాల మధ్య, అన్నిదేశాలలో సహకార ధోరణి ఉండటం ఎక్కువ తోడ్పడుతుందని వారన్నారు.

సిద్ధాంత సంఘర్షణలగురించి ప్రస్తావిస్తూ వారు సహకార సిద్ధాంతంద్వారా ఇటువంటి పెక్కు సంఘర్షణలు తొలగిపోతాయని అన్నారు. ఉద్దేశాలను సడలించి వివిధదేశాల మధ్య ఎక్కువ సహకారాన్ని తీసుకుని దగ్గరవటానికి సహకారోద్యమం పాటుపడుతుందని అది మనం కోరుకుంటున్నటువంటి ప్రపంచం ఉద్భవించటానికి దోహదిస్తుందనివారు చెప్పారు.

సహకారోద్యమం ప్రభుత్వ సహాయంపై ఆధారపడటాన్ని తగ్గించి వ్యక్తులు, సమాజం యొక్క స్వయం ఆధారకశక్తిని పెంపొందించాలని వారన్నారు.

సభకు భారత జాతీయ సహకారసమాఖ్య అధ్యక్షులు శ్రీ చౌదరీ బ్రహ్మప్రకాష్ అధ్యక్షతవహించారు. కేంద్ర సహకార మంత్రిత్వశాఖ సహకారవిద్యాసంస్థల నిర్వహణ, శిక్షణా కార్యక్రమాలను సహకారోద్యమానికి అప్పగించినట్టు వారు తెల్పారు.

అంతర్జాతీయ సహకారసమాఖ్య ఆగ్నేయ ఆసియా ప్రాంతీయాధికారి, డా. ఎస్. కె. సాక్సేనా ఈ ఏడాది సహకార దినోత్సవానికి సమాఖ్యచేసుకున్న తీర్మానాన్ని చదివి వినిపించారు. వచ్చే 25–30 ఏళ్ళలోగా కొత్తగా అభివృద్ధిచెందుతున్న రాజ్యాలలో జీవనప్రమాణాలను రెట్టింపుచేయటం ఈ ఉద్యమకర్తల్ల లక్ష్యంగా ఉండాలని తీర్మానం కోరుతున్నది.

మాస్కో అంతర్జాతీయ మహిళా మహాసభలో ప్రజాస్వామిక మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యూజిన్ కాటన్, ప్రసంగించినప్పటి దృశ్యం. చైనా ప్రతినిధులను మాట్లాడనివ్వని ఫలితంగా గందరగోళం చెలరేగి సభ జూన్ 26 న నిలిపివేయబడ్డది. అంతరిక్షయాత్ర చేసివచ్చిన తొలి మహిళ వాలెంటినా టెరిష్కోవాను (రెండవ వరుసలో ఎడమనుంచి రెండవవారు) చూడవచ్చు. —యు. పి. ఐ.]

చైనా రష్యా సిద్ధాంత విభేదాలపై మాస్కోలో రహస్య మంతనాలు

రెండురోజుల్లో నేచర్చలు బెడిసిపోగలవనిఅమెరికాఅభిప్రాయం:

రష్యన్ పత్రికల వ్యతిరేక విమర్శలు

మాస్కో, జూలై 6: సిద్ధాంతాలపై రష్యా, చైనాలమధ్య జరుగుతున్న ముఖ్యసంభాషణలను అతి రహస్యంగావుంచుతున్నారు. చర్చ సరళి ఎలావుండాలన్న విషయంపై నిన్న సమాలోచనలు ప్రారంభమైనవి.

మాస్కో లేదా మోస్కో, అధికారపత్రిక సంస్థ "టాస్"నని ఈ సంభాషణలను ఎటువంటి ప్రకటన చెయ్యలేదు.

పార్టీపత్రిక "ప్రావ్దా" ఈ రాత్రికాని, లేదుకాని సంగ్రహపూర్వ ప్రచురించవచ్చునని అనుకొంటున్నారు.

నిన్న చైనా వాణిజ్యకులు మాస్కోచేరిన వార్తనే సోవియట్ వార్తాపత్రికలు ప్రకటించనే లేదు. చైనా ప్రతినిధులు చైనా రాయబారి కార్యాలయం చేరిన అరు గంటలకు వారి ఆగమన వార్తను "ప్రావ్దా" ప్రకటించింది.

రష్యా, చైనాలమధ్య వారాంతరబడి తీవ్ర వాదోపవాదాలు జరిగినమీదట ఇదుగురు చైనీయులను రష్యా బహిష్కరించినమీదట జరుగుతున్న ఈ సమావేశం ఎక్కువ రోజులు సాగదని అనుకొంటున్నారు.

సోవియట్ రష్యా, ఇతర సామ్యవాదరాజ్యాలు లెనిన్ ప్రవచించిన శాంతివిధానం; శాంతియుత సహజీవనం అనుసరిస్తున్నవని తూర్పుజర్మనీ పర్యటనలో శ్రీ క్రుశ్చేవ్ చేసిన వర్ణనపై వ్యాఖ్యానిస్తూ "ప్రావ్దా" పేర్కొన్నది.

"అవిసామ్యవాదరాజ్యాలు" అని పేర్కొనకపోవడం గమనార్హమని పాశ్చాత్యరాజ్యాల పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

మాస్కో చర్చలలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ భాష్యకారుడు శ్రీ మిఖైల్ సుస్లోవ్ (వయసు 61 సంవత్సరాలు) మాస్కో ప్రతినిధివర్గానికి, చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ టెంగ్ హిసియా కోపింగ్ చైనా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

(మొదట సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఆధినాయకులు మావో జెడాంగ్ పేరుతో ఈ చర్చలు ఉద్దేశించబడినవి. అయితే ఈ చర్చలు ఫలించగలవని సోవియట్ పరిశీలకులుకాని, పాశ్చాత్యపరిశీలకులుకాని భావించడం లేదు.

సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ప్రస్తుతం మాస్కోలోలేరు. క్రిమియాలో జరగనున్నారు.

ప్రపంచమంతటా కమ్యూనిజం వ్యాప్తి చేసేందుకు యుద్ధం ఎంతవరకు వినియోగపడగలదనేది చైనా-సోవియట్ సంభాషణలలో ప్రధానాంశంకాగలదని ఇంతకుముందు వెలువడిన వార్తలుబట్టి తెలుస్తున్నది.

అణుప్రయోగాన్ని నిషేధించకపోవడం ద్వారా రష్యనులు ప్రపంచవిప్లవానికి అడ్డుతగులుతున్నారని చైనా అభిప్రాయపడుతున్నట్లు తోచున్నది.

శాంతియుత సహజీవనంపై పట్టుబడుతున్న రష్యనులు ఈ అణుశక్తిశకంలో ప్రపంచయుద్ధం ఉన్మాదమని, కమ్యూనిజం స్వశక్తితోనే వ్యాపిస్తుందని వాదిస్తున్నాయి.

అయితే కొన్ని పరిస్థితులలోమటుకు కమ్యూనిస్టు లక్ష్యసాధనకు సైనికచర్య అవసరం కావచ్చునని కూడా వారు అంటున్నారు.

కొద్ది కమ్యూనిస్టుపార్టీలు మాత్రమే చైనా వాదనను బలపరుస్తున్నవి. వాటిలో ఎక్కువగా ఆసియా రాజ్యాలకు సంబంధించినవే.

సోవియట్ పెలిసిజన్‌లు చైనా ప్రతినిధి వర్గానికి రష్యా ప్రతినిధివర్గం వారికు స్వాగతదృశ్యాలు ప్రసారం చెయ్యలేదు; సోవియట్ ప్రభుత్వపత్రిక "ఇజ్వెస్టియా" కూడా చైనావారి ఆగమనవార్తను ప్రచురించలేదు.

విమానాశ్రయప్రాంతంలో సోవియట్ అధికారులు గట్టిగ జాగ్రత్తలు అధికంగా తీసుకొన్నారు.

గతరాత్రి పరస్పరం పరిచయాలవంటివి జరిగినమీదట నేటి ఉభయం రష్యా, చైనా కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు అంతరంగిక సంభాషణలు జరిపారు.

"స్వాగతభవనంలో" ఈ సమావేశం జరిగింది. అర్థరాత్రి చేరిన గుంపు చైనా ప్రతినిధి వర్గం రాక చూచి గేలిచేశారు.

రష్యా, చైనాలమధ్య విర్వచన భేదాలు సమసిపోయే అవకాశం చాలా తక్కువని అమెరికా అభిప్రాయపడుతున్నది.

రెండురోజులలోనే చర్చలు సఫలమై ఉన్న విభేదాలు హెచ్చగలవని అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

అరగంటలో ఏర్పడే వాతావరణ సూచన!

హాంబర్గ్, జూలై 7: దీర్ఘకాలానికి విశ్వసనీయమైన వాతావరణ సూచనలను తెలుసుకోవటానికి ప్రపంచ వాతావరణ శాస్త్రజ్ఞులు కృషిచేస్తూవుండగా ఇచట రానున్న 30 నిమిషాలలో వాతావరణం ఎలావుంటుందో తెల్పగల విధానాన్ని కనుగొన్నారు.

హాంబర్గ్ నౌకా వాతావరణశాస్త్ర కార్యాలయ సహకారంతో కనుగొన్న ఈ పద్ధతులను వెంకొల్పారు. అవి పట్టణం చుట్టూవి ప్రాంతంలోనైనా వర్షాలు తెల్పే మేఘాలున్నాయో, లేవో కనిపెడతాయి.

ఇవి తెల్పే వర్తమానం చాలా ఖచ్చితంగా ఉంటుంది. ఈ సమాచారంతో నుశిక్షితులైన వర్షకులు మేఘాలు ఏ దిశలో ఎంతవేగంతో వెళ్ళున్నాయో, ఏ సమయంలో హాంబర్గ్‌లో వానను కురిపిస్తాయో నిమిషాలతోసహా లెక్కగట్టి చెప్పగలరు

హాంబర్గు నౌకా నిర్మాణప్రాంతంలోని సిమెంటు, చక్కెర, గోధుమ పిండి సరకులకు తలెత్తు ఆకస్మిక వర్షాలవల్ల నష్టం సంభవిస్తున్నది. ఈ 30 నిమిషాల వాతావరణ సూచనలు దీనికి ఉపయోగపడగలవని ప్రొఫెసర్ భావిస్తున్నారు. (నాఫెన్)

మొజాంబిక్ భారతీయుల దుస్థితి

కైరో ప్రతినిధి నివేదిక

కైరో, జూలై 4 భారత ప్రభుత్వం కోర్కెపై మొజాంబిక్ వెళ్ళి భారతీయుల స్థితిగతులు విచారించివచ్చిన సంయుక్త ఆరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ హసన్‌వాగి సాఫాట్ న్యూఢిల్లీకి తాత్కాలిక నివేదిక పంపినట్లు తెలుస్తున్నది. అందులో భారతీయుల దుస్థితి విశదపరచబడింది.

శ్రీ సాఫాట్ పక్షంలోజులక్రితం మొజాంబిక్ వెళ్ళినారు. నివేదికకు తుది స్వరూపమిచ్చినారు కూడా, మరి కొందిరోజులలోనే తుది నివేదిక న్యూఢిల్లీ చేరగల దనుకుంటున్నారు.

సంయుక్త ఆరబ్ రిపబ్లిక్, పోర్చుగీల్ మధ్య దౌత్యసంబంధాలు విచ్ఛిన్నమైనవి. లిస్బన్‌లోని సంయుక్త ఆరబ్ రిపబ్లిక్ రాయబార కార్యాలయాన్ని పూర్తిగా మూసివేసేందుకై శ్రీ సాఫాట్ త్వరలో అచ్చటకు వెళ్ళనున్నారు.

పోర్చుగీల్‌తో దౌత్యసంబంధాలు తెంచుకోవాలని అడిస్ అబాబ్ సమాసభ తీర్మానించిన మీటు పోర్చుగీస్ అధికారులు పరిరక్త కలిగిన మైన ప్రయత్నాలనే శ్రీ సాఫాట్ అధిక్షేపిస్తున్నారు. భారతీయులు అన్నదమ్ములవారు వేసుకొన్నారు. భారతీయులు అన్నదమ్ములవారు వేసుకొన్నారు. ఏమీ దాక్షిణ్యాలు చూపడం లేదు. భారతప్రభుత్వ నిరసనపై పోర్చుగీస్ అధికారులు ఎట్టిచర్యా తీసుకొనలేదు.

తటస్థ దేశాలలో భారత్ ప్రతికుష్టకు దెబ్బ

ఢిల్లీజారీచేసిన "పరస్పర విరుద్ధ" ఉత్తరువుల ఫలితం

బొంబాయి, జూలై 4. జపిదాలో యిటీవల సమాప్తమైన అంతర్జాతీయ కార్మిక మహాసభకు భారత ప్రతినిధివర్గానికి నాయకుడుగా వెళ్లి ఉన్న శ్రీ అబీదాలీ జాఫర్ భాయ్ నేడిక్కడ విలేఖరులతో మాటాడుతూ ఐరాసాభకు దక్షిణాఫ్రికా ప్రతినిధులు హాజరు కావటంపై ఆసియా ఆఫ్రికా ప్రతినిధులు సభనుంచి నిష్క్రమించినప్పుడు భారత ప్రభుత్వం నుంచి పరస్పర విరుద్ధమైన ఉత్తరువులు వచ్చాయని వెల్లడించారు.

దీని ఫలితంగా భారత ప్రయోజనాలకోసం ఎదురు చెప్పలేక చూచిన కొన్ని అనుకూలతలను తటస్థ దేశాలలోను భారత పేరు ప్రతిష్ఠలు చాలావరకు దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

అల్బేనియా ప్రభుత్వానికి యుగోస్లావియా నిరసన

గూఢచారిపనులుజరుపుతున్నట్టుఆరోపణ

బెల్గ్రేడ్, జూలై 6: అల్బేనియా ప్రభుత్వం యుగోస్లావియాపై వేగుతనం, విద్రోహ కార్యకలాపాలను జరిపిస్తున్నట్టు ఆరోపిస్తూ యుగోస్లావ్ విదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న ఇచటి అల్బేనియా రాయబారికి నిరసన లేఖను పంపినట్టు యుగోస్లావ్ వార్తాసంస్థ టాంజుగ్ నేడు వెల్లడి చేసింది.

రాయబారి ఆ లేఖను స్వీకరించటానికి అంగీకరించలేదని వార్తా సంస్థ తెల్పింది.

అల్బేనియా గూఢచారి షబాన్ డెర్విష్ రెడ్డిష్ జూన్ 28 వ తేదీన యుగోస్లావ్ వరిహద్దున చంపివేయబడ్డాడని ఆతనివద్ద రైఫిళ్ళు, రివాల్వర్లు, మందుగుండు సామగ్రి చేతిబాంబులు కనబడ్డాయని లేఖ తెల్పింది. మర్నాడు మరొక గూఢచారిని కూడా పట్టుకున్నట్టు లేఖ వెల్లడిచేసింది.

ఈ సంఘటనల గురించి దర్యాప్తు జరపవలసిందిగా యుగోస్లావ్ అధికారులు అల్బేనియా ప్రతినిధులను కోరినప్పటికీ వారు నిరాకరించారని 1953 లో ఉభయదేశాలు నేనుకున్న పరిహద్దు నవ్వందాన్ని ఉల్లంఘించారని లేఖ పేర్కొన్నది.

పామర్రు పంచాయతీ నూతన భవనం

మంత్రి శ్రీ ఆలపాటి శంకుస్థాపన

తెనాలి, జూలై 4: అమృతలూరు సమితికి చెందిన పామర్రు పంచాయతీ భవన నిర్మాణానికి మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రావయ్య శంకుస్థాపన చేశారు. సభకు సమితి అధ్యక్షులు శ్రీ జొన్నకూటి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెప్పు జండా ప్రతి స్థాపన చేశారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ మొవ్వా శివరామయ్య మంత్రికి నూతన వస్త్రాలు సమర్పించారు. పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ కొరటాల శ్రీ రామమూర్తి సన్మాన పత్రం సమర్పిస్తూ గ్రామానికి నుంచినిటి కొరత తీర్చాలని కోరారు. ప్రముఖులు ఉమామహేశ్వరరావు వందన సమర్పణతో సభముగిసింది. (స్వ. వి.)

గూడూరు హోటళ్ల హర్తాళ్

గూడూరు, జూలై 5: గూడూరు నగరంలోని హోటళ్ల యజమానులు బెండీలు పెంచి చక్కెరపంపిణీ పథకానికి అనుమతి నూచకంగా ఈనెల 2 వ తేదీన హర్తాల్ జరిగింది. ఎలాంటి అల్లర్లు లేకుండా ప్రశాంతంగా కార్యక్రమం ముగిసింది.

బహిరంగ విమర్శలు:

కాంగ్రెస్ నాయకులకు అధ్యక్షుడు సంజీవయ్య హితవు

(ఆంధ్రపత్రిక విలేఖరి) హైదరాబాద్ జూలై 6:

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని ఉపయోగకరమైనయుక్తులను బహిరంగ ప్రకటనలో ఎత్తిచూపుతూ మాట్లాడినందిగా హితవు అన్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకోసం శ్రీ తుంబీదాస్ జాదవ్ యూనిట్ ఎన్నికలు ఈ నెల 14, 15 తేదీలలో రెండురోజుల జరుగుతాయని ఇటీవల ప్రకటించారు. ఇదివరకు 14 వ తేదీ ఒక రోజే జరుగుతుందని అనుకున్నారు. ఒకరోజులో ఏనుమూర్తిగాదని కొందరు కాంగ్రెసు కార్యకర్తలు సూచించినందున ఈ విధమైన ఏర్పాటు జరిగిందని శ్రీ జాదవ్ వివరించారు.

విదేశీ వ్యాపారం అభివృద్ధికి నిధి

ఎగుమతుల పెంపుదలకు ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, జూలై 6: భారత ఎగుమతులను పెంపొందించే నిమిత్తం ప్రభుత్వం విదేశీ వ్యాపారాభివృద్ధిని ఒక దానిని నెలకొల్పింది.

ఈ నిధి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు 380 లక్షలు కేటాయించబడ్డది. భారత ఉత్పత్తులకు, సరుకులకు విదేశాల్లో వ్యాపారాన్ని అభివృద్ధి పరచటాని ఉద్దేశించబడిన పథకాలకు, ప్రాజెక్టులకు ఈ నిధిని ఉపయోగిస్తారు.

భారత ఆర్థిక వ్యవహారాల, ఇర్పు, అంతర్జాతీయ వ్యాపారశాఖల కార్యదర్శులతో గూడిన ఒక త్రిసభ్య సంఘం ఈ నిధిని ఆజమాయిషీ చేస్తుంది.

ఈ నిధిని యింకా ఈ క్రింది ప్రయోజనాలకు గూడా వినియోగిస్తారు. (ఎ) విపణి (మార్కెట్) పరిశోధన, సరుకు పరిశోధన, ఆయా ప్రాంతాల సర్వేలు, పరిశోధన కార్యక్రమాలు, (బి) ఎగుమతి ప్రచారము, సమాచార వ్యాప్తి. (సి) వ్యాపార సంతలు, ప్రదర్శనలలో పాల్గొనటం, (డి) వ్యాపార ప్రతినిధి వర్గాల పంపిణీకు అయ్యే ఖర్చులు (ఇ) విదేశాల్లో వాణిజ్యయాత్ర కార్యాలయాల (ప్రాంతాల) స్థాపనలు (ఎఫ్) సరుకుల అభివృద్ధి పథకాలకు యింకా ఎగుమతుల పెంపుకు ఉపకరించే వ్యాపారాభివృద్ధికి కృషి చేస్తున్న యితర సంస్థలకు సహాయంగా గ్రాంట్లు మంజూరు. (జి) సరుకుల వాణ్యాన్ని అజమాయిషీ చేయుటము సరుకు పీడలకు ఎత్తివేసే ముందు తనిఖీ చేయుటము, (హెచ్) ఎగుమతి చేయబడిన సరుకులకు రవాణా సహాయంతో సహా ఎగుమతి సహాయాన్ని కల్పించటము. (3) సరుకుల వ్యాపార ప్రమాద భీమా (జె) ఇంకా భారత ఉత్పత్తులకు, సరుకులకు విదేశాల్లో విపణులను అభివృద్ధి పరచటానికి ఉద్దేశించబడిన తదితర పథకాలకు యీ నిధి వినియోగించ బడుతుంది.

డిప్యూటీ మేయర్ జర్మనీ పర్యటన

మద్రాస్, జూలై 6! డిప్యూటీ మేయర్ శ్రీ యం. వేదానం సెప్టెంబరులో తూర్పు జర్మనీ సందర్శిస్తారు. ఆ సందర్భంలోనే తదితర యూరోపియన్ దేశాలకు కూడా వెళ్లి వస్తారు.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, మరుపులకు బి-టెక్స్ వాడండి!

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, మీ వివరాలెట్టి వివరము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ వరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీము గుణించి మీకు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధివిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావివరీగా వ్రాసి రు. 1-25 పైసలకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేకపోతే ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూర్వపైన వ్రాసి పంపబడును. మాభోగట్టా తృప్తిగా లేనియెడల పైకం వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISH (A.P.M.)
P. B. 86, JULLUNDUR CITY.



పోల్చి చెప్పడం మంచిదికాదు

ఇరుగు పొరుగు వారితో మనలను పోల్చి చెప్తూంటే మనం ఇష్టపడం. అలాగే విదంగా మెట్రిక్ తూనికలను పాత తూనికలతో పోల్చడం మంచిదికాదు.

మెట్రిక్ విధానము ద్వారా పూర్తి లాభాన్ని పొందాలంటే 100, 200, 500 గ్రాములు 1 కిలోగ్రాం మొదలైన తూనికలను యథాతథంగా ఉపయోగించండి. వాటి విలువను అప్పుడే మీరు గ్రహించగలుగుతారు.

అంతేకాని పాత తూనికలైన రేడు లేక వీశతో సరిపెట్టాలని మెట్రిక్ తూనికలను కలపడం మొదలుపెట్టకండి.

దీనివలన మీ కాలం వృథాకావడమే కాకుండా, మీరు నష్టపోవడం కూడా జరుగవచ్చును

(త్వరితముగాను, న్యాయముగాను క్రయ విక్రయాలు జరుగడానికి

మెట్రిక్ తూనికలను

నిండు అంకెలలో ఉపయోగించండి

DA 63/70

RAILWAY SERVICE COMMISSION CALCUTTA.

EMOLOYMENT NOTICE No. 1/63-64

(Special attention is invited to item No. (5) (b) below.)

Applications are invited for the undermentioned posts:— (1) Applications on the prescribed form of any of the Railway Service Commissions, duly filled in English, should reach the Secretary, Railway Service Commission, Calcutta-14, before 5-30 P.M. on 3-8-63. Candidates should superscribe the name of the post and category No. for which they are applying, on the envelope containing their applications. Applications from persons already in Government service, permanent or temporary, sent through proper channel must reach the Commission within the closing date (i. e. 3-8-63) If they apprehend delay in routing their applications through their departments, they may sent applications direct but they will be admitted to the Written test/interview only on prouction of a "No Objection Certificate" from their employers. (2) Applications not correctly filled in all respects and not accompanied by attested true copies (showing designation and bearing the Office Stamps of the attesting authority) of the certificates in support of age, qualifications, experience, mark sheets of all examinations passed etc., as stated in the applications, are liable to be rejected. (3) Upper age limit (all age limits must be satisfied on 1-8-63) relaxable (a) by 5 years for Scheduled Caste/Scheduled Tribe candidates and candidates of the former French settlements in India, educated through French medium, (b) Upto 40 years (except where otherwise specified) for bonafide Refugees from Pakistan and unliberated areas of Jammu & Kashmir and Reservists, (c) By 3 years in the case of Indian Citizens repatriated from Ceylon, (d) For War service candidates, upto the extent of War service and subsequent Military service (e) For serving Class III and Class IV Railway employees (excluding Casual labourers) according to extant orders. (4) A passport size RECENT photograph must be pasted on the righthand side bottom corner of page 1 of the application form. (5) (a) Application forms are obtainable from important Railway stations on payment of Re. 1/- (0.25 nP for bonafide Refugees, Scheduled Castes and Scheduled Tribes) and can also be had by Registered Post on remittance of Rs. 1-90 nP by M.O. (Rs. 1-15 nP for 0.25 nP. form) to the Secretary, Railway Service Commission, Calcutta-14. POSTAL ORDERS OR POSTAGE STAMPS WILL NOT BE ACCEPTED. REMITTER MUST FURNISH HIS COMPLETE ADDRESS ON M. O. COUPON IN BOLD LETTERS. The Commission do not, however, accept any responsibility for delay in receipt of application forms by the applicants. (b) In addition candidates must submit with their application forms, an examination fee of Rs. 2/- (0.50 nP in the case of Scheduled Caste/Sheduled Tribe candidates and bonofide Refugees) through Money Order or a crossed Indian Postal Order in favour of the Secretary, Railway Service Commission, Calcutta. The money order receipt issued by the Post Offices in original or the crossed Indian Postal Order should be sent along with the application as one of the enclosures stitching it securely in between page 2 ond 3 of application form. Candidates must supercribe the particulars preferebly in red ink of the post office receipt or Postal Order, enclosed with the application in the undermentioned form on the top of the Application form:—

Name of Post Office.

No. of M. O. Receipt or Postal Order.

Date:

Value:

(6) A self addressed 0-15 nP stamped envelope should be sent with the application for despatching the result of the selection. Postal stamp should not be affixed on the printed card, if any, attached to the application form. In the case of Hindi speaking areas the, address on both the envelopes maybe written in Hindi. (7) In the case of Scheduled Castes/Scheduled Tribes, qualifications are relaxable at Commission's discretion. (8) For distances above 24 K.M. free passes will be issued to Scheduled Caste and Scheduled Tribe candidates for journeys to appear in the examination/interview and back for all categories and to all candidates having Technical Diplomas for category No. 25. (9) In addition to pay in the scales indicated against each category of posts, candidates will be entitled to Dearness, House Rent and Compensatory allowances, free medical attendance and Railway Passes etc., as admissible under the rules. (10) Candidates will be required to appear in Written test/Practical test followed by interview.

CHIEF MINING ADVISER, EASTERN & SOUTH EASTERN RAILWAY, DHANBAD.

CATEGORY NO. 22: 7 JUNIOR SAMPLING SUPERVISORS (2 Scheduled Castes & 2 Scheduled Tribes). SCALE: Rs. 335-15-425 (AS) AGE: 25 to 40 years (23 to 40 years for those who possess Degree in Mining Engineering from a recognised University or Diploma in Mining Engineering from the Indian Schools of Mines, Dhanbad.) QUALIFICATIONS: Degree in Mining Engineering, Mettallurgy or Diploma in Mining Engineering or Applied Geology from I.S.M., and A.G. or M.Sc or B.Sc(Hons)in Geology (b) 2 years' experience in Coal mines (one year for candidates possessing Degree in Mining from a recognised University or Diploma in Mining Engineering from Indian School of Mines, Dnanbad) OR Licentiate or National Diploma in Mining from a recognised Mining Institute with either 2 nd Class Colliery Manager's Certificate of Competency or Overman's Certificate.

SOUTH EASTERN RAILWAY

CATEGORY No. 23: One ASST. MASTER (for imparting instruction to Apprentices etc. in Training School and in Workshop). SCALE: Rs. 250-10-290-15-380 (AS). AGE: 20 to 30 years. QUALIFICATIONS B.Sc., with Physics, Chemistry and Mathematics with Honours in any of these subjects. Teaching experience preferred.

CATEGORY No. 24- One CHARGEMAN GR. I (PRINTING) (reserved for Scheduled Caste). If no suitable Scheduled Caste candidate is available Others will be considered. SCALE: Rs 250-10-290-15-380 (AS). AGE: Upto 28 years. QUALIFICATIONS Essential - (a) Matriculation or equivalent. (b) State Diploma or All India Certificate in Printing Technology or its equivalent (c) At least two years' practical experience in Supervisory capacity in a printing press of repute (relaxable for serving Railway employees) (d) Practical experience in Hand Composing, Printing Machine and Binding Qualifications desirable: (a) Certificate of Specialisation in any branch of printing (b) Certificate or Diploma in Costing and/or estimating (c) Practical experience in Mechanical Composing, Rotary Printing Machine and / or Stereo typing.

CHITTARANJAN LOCOMOTIVE WORKS

CATEGORY No. 25: One TELE. COMMUNICATION INSPECTOR (Reserved for Scheduled Tribe). If no suitable Scheduled Tride candidate is available Others will be considered. SCALE: Rs. 250-10-290-15-380 (AS). AGE: below 35 years. QUALIFICATIONS: (a) Matriculation or equivalent with Science. (b) Diploma in Radio Communication or Tele. Communication from recognised Engineering Institution. (c) At least 5 year's experience in the repairs and maintenance of Radio Electrical equipment in major undertaking - Government or Quasi - Govdrnment (experience in private firms, particularly of Radio Servicing type, should not come under the purview of this). (d) Should have enough experience in assessing requirement of spare parts for radio communication, public address equipment and other electronic equipments.

CATEGORY No. 26: One LIBRARIAN. SCALE: Rs. 170-10-290-EB-15-380(AS) AGE: 18 to 40 years. QUALIFICATIONS: Graduate with Diploma in Librarianship. Previous experience preferred.

[illegible] ఉద్యోగాలు [illegible] ప్రకటన బ్యాంకులు [illegible] ఎస్టేట్ ప్రకటన బ్యాంకులు [illegible] ఎస్టేట్ ఎంప్లాయీస్ వ్యాయామాలు సంఘం ఒక ఏర్పాటుచేశారు. శ్రీ టి. ఎస్. వెంకట్రావును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

సింహావలోకనం

ప్రధానినెహ్రూకు చక్కనిఅవకాశం

* శ్రీ కృష్ణ భాటియా *

ప్రధాని నెహ్రూ రాజధానికి తిరిగివచ్చారు కాబట్టి ఇక ఆయన తన మంత్రివర్గంలోని రెండు ఖాళీలు పార్టీ "క్యూ"లో నుంచోబెట్టిన అభ్యర్థులనుంచి ఎన్నుకుంటారో, లేక విస్తృతంగా మోటుగా ఉన్న శరీరంపై కత్తిమైన కత్తి చికిత్స వంటిది చేస్తారో వచ్చే కొద్దిరోజులలో తేలగలదు.

అసలు ఈ మంత్రి వర్గమే శ్రీ నెహ్రూ జబ్బుపడి ఉన్నపుడు ఏర్పాటయింది. అనేక వైపులనుంచి ఆయనపై వత్తిడులు వచ్చాయి. వాటిని ఆయన కాదనలేకపోయారు. అప్పటి రాజకీయ, పరిపాలనాది అవసరాలను తీర్చడానికి ఈ మంత్రివర్గం తగినది కాదని భావించడం జరిగింది. అత్యవసరపరిస్థితి సృష్టించిన క్రొత్తభారాలను మోయడానికి అసలే తగినదికాదు.

కొందరిదృష్టిలో కేంద్ర మంత్రివర్గం పెక్కు చేరులుగల ఒక జేవత. కాని కొద్ది నెలలుగా అది పనిచేస్తున్నతీరు చూసినవారు ఆ చేరులలో కొన్ని నిరుపయోగమైనవని గ్రహించి ఉండవచ్చు. మిగిలినవికూడా సమస్వయం లేకుండా వ్యవహరిస్తున్నవి.

గత అక్టోబరునుంచి దేశంలోని వివిధ రంగాలలోను బోలెడు మార్పులు వచ్చాయి. సైనికసిబ్బంది ప్రధానాధికారి ఒకరు గడువుకు ముందుగానే పదవీవిరమణ గావించారు. ప్రజలపై ఎప్పుడూ లేని పన్నుల భారం మోపారు. పత్రికలను కఠిన నిర్బంధాలకు గురిచేశారు. పాశ్చాత్య దేశాలతో భారత్ సంబంధాలు ఒక రూపం ధరించాయి. ప్రణాళిక ఎన్నో మార్పులుచెందడం ఒక ముఖ్య విశేషం.

మంత్రివర్గంలోనూ మార్పులు జరిగాయి. కాని అదంతా పరిస్థితులవల్లనే. కృష్ణ మీనన్, మాలవియాలు, తమ రాజకీయ తప్పిదంవల్ల పదవులు వదలుకున్నారు. పాఫీ మహమ్మద్ ఇబ్రహీం మాజీరక్షణ మంత్రి తప్పిదాలవంటివి అమోఘంగా చేశారు. అంతేగాని మంత్రివర్గం పునర్వ్యవస్థీకరిద్దామన్న ఉద్దేశంతో ప్రధాని ఈ మార్పులు జరగనిచ్చారనలేం. ఇలా కొద్దిమంది వెళ్ళిపోవడంవల్ల ప్రజల నిబ్బరం పెరిగినా, లేక ప్రభుత్వంలో సామర్థ్యం పెరిగినా అది కేవలం యాదృచ్ఛికమే.

శ్రీ నెహ్రూ ధైర్యంగా స్వతంత్రించి చేసిన మార్పు ఒక్కటే. అది శ్రీ టి. టి. కృష్ణమాచారిని ఆర్థిక—రక్షణ సమన్వయ శాఖ మంత్రిగా నియమించి స్వప్రయోజనమైన నిర్వహణం అంటూలేని అధికారాలను ప్రసాదించడం. ఫలితం తృప్తికరంగాలేదు. అందుకే జాగ్రత్తగా ఆలోచించి మార్పులు చేయవలసిన సమయం ఇదేనని గట్టిగా చెప్పవచ్చు.

* * *

రకరకాల భావాలు, విశాల దృక్పథంగల వ్యక్తులతో ఒక మిశ్రమ మంత్రి వర్గం ఏర్పాటు చేయదలచుకుంటే అందుకు స్వాగతం. భారత దేశంవంటి దేశాలలో ఇది వాంఛనీయమే. అంతమాత్రాన మంత్రి వర్గం కూడా భిన్న మానసిక ప్రవృత్తుల కనుగుణంగా వ్యవహరించాలని లేదు.

స్వాతంత్ర్యం సిద్ధించిన క్రొత్తలో చేసినట్లు సమర్థులయిన స్వతంత్రులను మంత్రి వర్గంలోకి తీసుకురావాలని నెహ్రూ ప్రయత్నించినా, అందుకు కాంగ్రెసులోని ప్రముఖ వర్గాలు తీవ్ర అసమ్మతి తెలుపగలవు. జాతీయావసరం ఎంత తీవ్రంగా ఉన్నా, హోదా— అధికారంగల పదవులను బయటి వారికి వదలడాన్ని వారు సహించరు.

అయినా కాంగ్రెసేతర ప్రముఖులను తీసుకురావాల్సిన అగత్యం ప్రధానికిలేదు. మొరార్జీ, టి. టి. కె., లాల్‌బహదూర్ వంటి ప్రతిభావంతులు, సమర్థులయిన పెద్దలు ఉండనేఉన్నారు.

క్రొత్తవారికోసం నలుమూలలా వెతుక్కుసేబదులు ఉన్నవారినే జాగ్రత్తగా, సముచితంగా వినియోగించుకుంటే సత్ఫలితాలు సాధించవచ్చు. కొందరు గవర్నరు పదవులకై ఎదురుచూస్తుంటే వారికి మంత్రివర్గంలో తాత్కాలిక స్థానాలు ఇచ్చారు. ప్రధాని ప్రమోట్‌చేయదలచుకున్న మాలవియాకంటె ఎక్కువసమర్థుడు మంత్రి మండలిలో పనిచేసినవారిని మంత్రి హోదాకు ప్రమోట్‌చేయడం జరిగింది. అట్టివారు మంత్రిమండలినుంచి నిష్క్రమించడాన్ని ఎక్కువ మంది విచారించలేదు. వారు వెళ్ళడంతో మంత్రిమండలికిగల రూపం కాస్త మారింది. పైగా ఎక్కువపదిఉన్న సమర్థులయిన తోటివారికి కాస్తఅవకాశం లభించింది.

మాలవియా రాజీనామాచేశారు. కనుక ఇక శ్రీ నెహ్రూ తమ సహచరులలో చెడ్డపేరు గలవా రెవరూ ఉండకుండా జాగ్రత్తపడవలసి ఉన్నది. ఇటీవల అసహ్యకరమైన గొడవలలో మరికొందరు ఇరుక్కున్నట్లు వార్తలు వచ్చాయి. వారి విషయం కప్పివేయకూడదు.

రాజకీయాలలో మొదట్నుంచీ కూడా చేయవలసినదానికీ—జరిగినదానికీ మధ్య పెద్ద అగాధం ఉంటూనేఉన్నది. శ్రీ నెహ్రూ సాహసం, వొగవ, గలవారే. కాని ఆయన విపరీతమయిన అధికారదాహంగల వర్గాలతో సతమతమయ్యే పార్టీకి నాయకులుగా ఉంటున్నారు. చైనాదాడితో ఆయన ఆత్మ విశ్వాసమే పరీక్షకు గురియైనది.

మంత్రివర్గంలో అనవసర, అవాంఛనీయకుట్రలను తొలగించాలంటే ప్రధాని కఠినంగా వ్యవహరించాలి. ఒక పెద్ద గుంపును ప్రోగుచేసుకునేకంటే బహుశః గట్టివారి నిర్మించి ఆయన ఎన్నుకోవచ్చు. ప్రజలు తాత్కాలిక వినోదం కలిగించడానికి కొందరు మంత్రులను "మ్యూజికల్ చెయిర్స్" ఆట ఆడమనవచ్చు కూడా.

* * *

వచ్చేవారం మాస్కోకు మరో ప్రతినిధి వర్గం సైనిక సామగ్రి జాబితా తీసుకు వెడుతున్నది. అయితే ఒకందుకు సంతోషం. నిరుడు వేసవిలో మిగ్‌ల గొడవవంటిది దీని విషయంలో జరక్కపోవడం, ప్రయాణానికిబయలోధాలు కలగడం వంటివి జరగడం లేదు.

నిరుడు పాశ్చాత్యరాయబారులు సత్రిరా వార్తలద్వారానే అసలు విషయం కనుక్కున్నారు. ఈసారి అలా గాక భారతప్రభుత్వమే వారికి ముందుగా తమ అభిప్రాయాలను తెలిపింది. వెనుకటిసారి పాశ్చాత్య రాయబారులు భారత విదేశాంగశాఖ కార్యాలయంలోకి వెళ్లి చాలా హంగామా చేశారు. కాని ఇప్పుడు వారు రష్యాకూడా భారత్ రక్షణకు తోడ్పడదలచడం ఆసక్తితో గమనిస్తూ ఉండాలి.

మాస్కోలో ఈ ప్రతినిధివర్గం రాకెట్లు నిర్మించి గురించి చర్చించవచ్చు. కాని సంచార్యల ముఖ్యలక్ష్యం విమానరవాణా బాగా వృద్ధిచేయడం. ఇందుకు ఎ. ఎన్-12 విమానాలు మరింత త్వరగా సరఫరా అయ్యేట్లు చూడాల్సి ఉన్నది.

కొద్దినెలలుగా చాలా రక్షణ ప్రతినిధి వర్గాలు విదేశాలకు వెళ్లాయి. కాని సామాన్య పౌరునికి వారు సాధించిందేమో అర్థంకాలేదు. ఒకవేళ ఈ ప్రతినిధివర్గాల రాకపోకంఫలితంగా లండన్, వాషింగ్టన్, మాస్కోల నుంచి బోలెడు ఆయుధాలు సామగ్రి అందుతాయని, తద్వారా చైనానుంచి మన భూభాగాన్ని తిరిగి రాబట్టుకోవచ్చునని అభిప్రాయంకలిగితే అది పొరపాటు.

ఇకముందు దుర్మార్గమణులు జరుగకుండా, భారత్‌కు సహాయపడాలనే పాశ్చాత్య మిత్రులు ఆశిస్తున్నారు. మరో పెద్దఎత్తు దాడి జరిగినా మిత్రులువలె వచ్చి ఆదుకోవచ్చు. కాని భారత్ తన ప్రాదేశిక పాడ్పులను పూర్తిగా కాపాడుకొని, సరంత్రంగా ఎదుర్కోగల విధంగా శక్తిని కూర్చుకోవాలన్న ఆసక్తి మాత్రం పాశ్చాత్యులకు లేదు.

బ్రిటన్, అమెరికాలు చైనాతో గొడవ వద్దని కోరడంలేదు. అటు పాకిస్తాన్‌తో రాజకీయబంధాలను త్రెంపుకోలేదు. లండన్, వాషింగ్టన్ వెళ్లినవారికి ఇదే అభిప్రాయం కలుగుతుంది. మన ఉన్నత మంత్రులు, అధికారులు, విదేశాలకు ఎన్ని యాత్రలయినా చేస్తారు. కాని వారు సాధించగల ప్రయోజనాలు నామమాత్రమే. భారత మిత్రుల దృక్పథంలో మార్పు ఉండదు; ఏదో ప్రపంచ పరిస్థితితో చెప్పదగిన పరిణామం సంభవిస్తే తప్ప.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

నీటిలో మానవుడు

వాయుపీడన శక్తినుండి రక్షణ

బ్రాయిలర్‌పైనున్న గాలి తలుపులు మెత్తటి శబ్దం చేస్తూ, మూసుకున్నాయి. వెంటనే, బాయిలర్‌లోవున్న ముగ్గురు యువకుల చిత్రాలు వెలువలవున్న టెలివిజన్ తెరపై ప్రత్యక్షమయ్యాయి. ఒంటిగా గట్టిగా కరుచుకునివున్న రబ్బరు దుస్తులను వారు ధరించి ఉన్నారు. వారి ముఖానికి వాయువును పీల్చుకునే సాధనా బున్నాయి. బాహ్య ప్రపంచంనుండి వేరుచేసిన ఆ ఉక్కు బాయిలర్‌లో, వారి ముగ్గురికై ప్రత్యేకించబడిన శూన్యలోకం వారికి ఏదో వింతగానూ, అదో రకమైన బిసుభవంగానూ ఉంది.

వెలువల, టెలివిజన్ తెరపై వారిని చూస్తూ, వారిలోని వివిధమైన మార్పుల్ని వరికి స్తున్న సాంకేతిక నిపుణులు తమ తమ సాధన పరికరాలకు పని కల్పించారు. మీటలు చొక్కబడ్డాయి. వివిధ కొలమానాల సూచికలు ఏవేవో మార్పుల్ని సూచించాయి. బాయిలర్‌లోని మూర్తిత్రయం బంతాటకు ఉపక్రమించారు. అంతలో అకస్మాత్తుగా వారి చేతిలోని బంతి నెలవంక ఆకారంలో అవుచ్చిలా మారిపోయింది. ప్రయోగం వరాకష్టను అందుకున్నదని నిపుణులు గ్రహించారు. అదే సమయంలో పీడన శక్తిని సూచించే మీటర్ ఇరవైఐదు వాతావరణాల పీడన శక్తిని చూపించింది. అంటే రెండు వందల పీడైన మీటర్ల నీటి లోతులోని వాయు పీడన శక్తన్న మాట. విపులంగా చెప్పాలంటే బాయిలర్‌లోవున్న (లిమూర్తుల దేహాలమీద, బంతిమీద, ప్రతి చదరపు సెంటీ మీటర్ ప్రదేశంపైన ఇరవై కిలో గ్రాముల బరువును వాయుపీడన శక్తి కల్గిస్తున్నది. వాయు పీడన మందిరంలోని త్రిమూర్తులు తాము క్షేమంగా ఉన్నామని సైగల ద్వారా తెలియ పరిచారు. అదే సమయంలో వారి గుండె దార్ఢ్యాన్ని సూచిస్తున్న ఎలక్ట్రోగ్రాఫ్ గూడా వారు ముగ్గురి గుండెలు తమ తమ విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నెరవేరుస్తున్నాయని తెలియపరచాయి.

ముఖ్యంగా బ్రిడ్జిలకు పునాదులు తీయటం, కాఫర్ డామ్‌ల నిర్మాణం, రేవుల నిర్మాణం, సముద్రంలో మునిగిపోయిన వోడలను పైకి తీయటం వంటి కార్యక్రమాల్లో మానవుడు, లోతు నీటిలో వాయుపీడన శక్తివలన ఎటువంటి కష్ట నష్టాల్ని, హానిని పొందకుండా తన పనులను నిర్విఘ్నంగా నిర్వహించటంకోసం విజ్ఞాన శాస్త్రవేత్తలు, వైద్య శాస్త్రవేత్తలు పరస్పర సహకారంతో ప్రయోగాలు చేస్తున్నారు.

సముద్రాల్లోనూ, సరస్సుల్లోనూ, నదుల్లోనూ పక్షనౌకలు, వికారమువంటి వాయు పీడన వ్యాధులనుండి రక్షించటం కోసం చేసిన ప్రయోగాలు ఫలించాయి. ప్రాణవాయువు, హీలియమ్ వాయువుల మిశ్రమాన్ని ఆ యా పీడన శక్తికి తగ్గట్లు తీసుకోవటంవలన వ్యాధులు సంభవించనివని ధ్రువపడింది. ఈ విషయంలో ఇంకా ప్రయోగాలు జరుగుతున్నాయి.

(యు. పి. ఎస్.)

మానవుడు నీటి అడుగున ఇరవైఐదు కిలో గ్రాముల బరువుకు సమానమైన వాయు పీడన శక్తిని భరించగలడని బాడ్ గాడ్స్‌బర్గ్‌లోని పదార్థ విజ్ఞాన శాస్త్ర కేంద్రంలో జరిగిన ప్రయోగాలు ఋజువు చేశాయి. ప్రాణవాయువు, హీలియం వాయువుల మిశ్రమాన్ని ఉపయోగించటంవలన వాయుపీడన వ్యాధిని (నీటి అడుగున సంభవించే జబ్బు) నివారించ వచ్చని నిపుణులు కనుగొన్నారు. ఇందుకై ప్రయోగాలకు ఉపయోగించబడిన వారు, ప్రత్యేకమైన ఆ వాయువును పీల్చుకునే సాధనం మినహా వాయు పీడన శక్తినుండి శిక్షణకు మరి దేనినీ భరించలేదు. నీటి అడుగున అత్యధిక వాయుపీడనగల తావుల్లో మానవుడు తన కార్య కలాపాల్ని నిర్విఘ్నంగా కొనసాగించటానికి ఈ ప్రయోగాలు జరుగుతున్నాయి. సం.]

గుల్బర్గాలో కొత్త వైద్య కళాశాల

షోలాపూర్ జులై 4: జులై మూడవ వారంలో గుల్బర్గాలో కొత్త వైద్య కళాశాల ప్రారంభించ బడుతుంది ఇందులో ముందు 120 మంది విద్యార్థులను ఎం. బి. బి. ఎస్ మొదటి సంవత్సరంలో చేర్చుకుంటాయి. ఈ కాలేజీ ప్రారంభోత్సవానికి ఉపరాష్ట్రపతి డా॥ రాజకీయ హుసేన్, కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీల నయ్యర్‌లు వస్తారు.

శ్రీ పాల్ ఫోర్డియన్

అణ్వస్త్ర పరీక్షలు: నిర్యుద్ధ సంధి

రెండింటికీ సంబంధం వున్నదని మికోయన్

మాస్కో, జులై 4: అణ్వస్త్ర పాటవ పరీక్షా నిషేధానికి సంబంధించిన కొన్ని అంశాలపై ఒడంబడిక చేసుకోడానికి, వార్సా ఒడంబడిక రాజ్యాలు, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ రాజ్యాలు పరస్పర ఒడంబడిక చేసుకోడానికి సంబంధం కలదని రష్యా అభిప్రాయంగా శ్రీ మికోయాన్ (సోవియెట్ ప్రథమ ఉపప్రధాని) నేడు వెల్లడించారు.

అమెరికా రాయబారి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగిన విందుకు హాజరుకాకోవాలని పిలుపుగా విలేకరులు అడుగగా మిట్టిమిట్టి అణ్వస్త్ర పరీక్షలను ఒక మేరకు నిలిపివేయాలని కోరేవ్ ప్రతిపాదించడంలో "వార్సా", "నాటో" రాజ్యాలు నిర్యుద్ధ ఒడంబడిక చేసుకోవాలనే అకాంక్ష కూడా గర్భితమై వున్నదా? అని ప్రశ్నించారు.

"ఆ వుంది. రెండు ఒడంబడికలకు సంబంధం వుండాలని క్రుశ్చేవ్ ఇటీవల చెప్పి వున్నాడుకదా. ఇందులో ఏమీ ఆశ్చర్యంలేదు. అమెరికా అధ్యక్షుడు కెనెడీకూడా గత అక్టోబర్‌లో నిర్యాక్రమణ ఒడంబడికను సూచించి వున్నారు" అని శ్రీ మికోయాన్ జవాబిచ్చారు.

అణ్వాయుధ పాటవ పరీక్షలకు అమెరికా తనంతతానుగా ఉపక్రమించదని కెనెడీ చేసిన ప్రకటనను ఒక విలేకరి జ్ఞాపకపరిచారు.

ఒప్పందానికి ఇప్పుడు కాలం అంటూ కలిసి వస్తుందని, ఏమైనా అంతిమ ఫలితం పాశ్చాత్య రాజ్యాలపైనే ఆధారపడి వుంటుందని శ్రీ మికోయాన్ జవాబిచ్చారు.

శ్రీమతి లూయి ఎర్‌హార్ట్

రోజా ప్రొద్దుటి పూటు, బాన్ మార్కెట్ ప్రాంతంలో కూర నారల్ని, గృహోపకరణాల్ని పుల్ని బేరం చేస్తూ, కన్పించే శ్రీమతి లూయి ఎర్‌హార్ట్‌ను ఎవరైనాచూస్తే, ఆమె పత్నిను జర్మనీ మంత్రిగారి పత్నినుకి ఎవరూ అనుకోరు. ఆమె నిరాడంబర జీవి. నిగర్వి. ఆదర్శ గృహిణి. తన భర్త దేశ ప్రజలందర్నీ ఆదరించమని చెప్పే, పాటుపు సిద్ధాంతాన్ని ఆమె అక్షరాలా ఆచరణలో పెట్టున్నది. ఆమె భర్తనలె సాహూజక సభలకు, సన్నాహాలకు వెళ్లరు. నిందు భోజనాల్లో తనూ, తన భర్త తన గృహం అదే ఆమె లోకం.

వా రిద్దరికీ పంతొమ్మిదివందల ఇరవై నూరుడులో వివాహమైంది. ఇద్దరూ బవేరియాలోని స్వ్యుయల్స్ గ్రామంలో జన్మించారు. ఇద్దరివీ ఇరుగు పొరుగు గృహాలు. బాల్యం నుండి ఒకరి కొకరు బాగా తెలుసు. చిన్నతనంలో ఇద్దరూ కలసి ఇసుకలో ఆడుకునేవారు. ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం ఇద్దరూ నూరెంబర్ లోని కాలేజి ఆఫ్ ఎకానమిక్స్ నుండి ఒకేసారి డిగ్రీ తీసుకున్నారు. అనంతరం వివాహం చేసుకున్నారు.

వా రిద్దరి నలభై సంవత్సరాల దాంపత్య జీవితం ఆదర్శమైందనే చెప్పాలి. వా రిద్దరి మధ్య ఎటువంటి అపశ్రుతులు లేవు. ఎన్నడూ వారు కీచులాడుకొని ఎరుగరు. ఆమె ఎప్పుడూ భర్తకు చేదోడు వాదోడుగా ఉంటుంది. ఆయన ఉపన్యాసాలు శ్రద్ధగా వింటుంది. ముఖామాటం లేకుండా విమర్శిస్తుంది. ఆమె విమర్శలను ఆయన హృదయపూర్వకంగా ఆదరిస్తారు. ఏనాడైనా ఆమె ఆయన ఉపన్యాసాలపై వ్యాఖ్యానించకుండా కూర్చుంటే ఆయన తబాలాడిపోతాడు. ఆమె అభిప్రాయాన్ని తెలుసుకునేంత వరకూ ఆయనకు నిద్ర పట్టదు. రోజిక వేళల్లో ఆయన ఇంట్లోనే ఉంటాడు. భార్యతో ప్రపంచ విషయాల్ని చర్చిస్తూ, ఆమెను సంతృప్తిస్తూ కాలం గడుపుతాడు. అప్పుడప్పుడూ ఆమెకు వంటలో సాయం చేస్తుంటాడు. నిజంగా వారి జీవితం ధన్యమైంది. వారి దాంపత్యం లోకానికి ఆదర్శం.

(యు. పి. ఎస్.)

కృత్రిమ రబ్బరు

డునల్ డాల్స్:— కృత్రిమమైన రబ్బరును ఉత్పత్తి చేయటం సాధ్యమని ప్రఖ్యాత జర్మన్ రసాయన శాస్త్రవేత్త ప్రొఫెసర్ కారల్ జిగ్లర్ వెల్లడించారు. ఇది అన్ని విధాలా రబ్బరులాగే ఉంటుంది. కాని, రబ్బరుకు లగల లోపాలు దీనిలో ఉండవు. 'బునా సింథి' అని నామకరణం చేయబడిన ఇది, భారీ యంత్రాలు, విమానాలు, పెద్ద పెద్ద లారీ తయారీ పరిశ్రమలలో ఉపయోగపడుతుంది. సినరైన రబ్బరు కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రపంచ దేశాలు ఇందువల్ల ఆ లోటు తీరుతుందని ఆశిస్తున్నారు.

(యు. పి. ఎస్.)

లండన్: కుమారి లొన్నా రికార్డ్ వయసు 23సంవత్సరాలు. ఈమె పారిస్ సైట్‌క్లబ్‌లో ఉద్యోగి. ప్రస్తుతం ప్రొఫెషనల్ ప్రేమికుడ్ అన్నై స్టీఫెన్‌వార్డు పంపిన కేసులో ప్రాసిక్యూషన్ తరఫున సాక్షిగా పిలిపించారు. 29-న కోర్టు వెళ్లేముకు సరిగా 10 గంటలకు ముందుమాత్రమే ఆమెకు సాక్ష్యం ఇవ్వాలనే కబురు వెళ్లింది. వెంటనే లండన్ వచ్చింది. —యు. పి. ఎ.]

తృతీయ ప్రణాళిక లక్ష్యాల సాధన

వచ్చే నెలాఖరుకు నివేదికలు సిద్ధం

న్యూఢిల్లీ, జులై 3: తృతీయ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు ఎంతవరకు నెరవేరినదీ తెలుసుకొనేందుకై జరుగుతున్న పరిశీలనలు వచ్చే మాసాంతంలో నిర అంతిమ రూపానికి రాగలవని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎల్. నందా నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

వరి లనాకు సంబంధించిన నివేదికను సెప్టెంబర్ ప్రాంతాల ఇతీయ అభివృద్ధి మండలి రిపోర్టుందరి ఆయన అన్నారు.

ప్రణాళిక మధ్యకాలంలో ఇటువంటి పరిశీలనలు పరిగుడువుంటవి. కొన్ని కార్యక్రమాల లక్ష్యాలను తగ్గించడం, మరి కొన్నింటికి పెంచి పడం ఎంతరకు సాధ్యమో తెలుసుకొనడమే ఈ పరీక్షల లక్ష్యం.

(1) ఆరోగ్యం, వైద్యం, కుటుంబ నియంత్రణం.

(2) విద్యుచ్ఛక్తి.

(3) రవాణా.

(4) పరిశ్రమ, కమ్మరి మొదలగు వృత్తులవారి ఉన్నతి శిక్షణ, ఉద్యోగం.

(5) ఆరోగ్యం, వైద్యం, కుటుంబ నియంత్రణం.

(6) గృహ నిర్మాణం. ఆదర్శ పద్ధతిలో పల్లె నిర్మాణం.

(7) స్వచ్ఛంద సంస్థలలో నిర్మాణ కార్యక్రమం.

(8) సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు.

(9) మామూలు విద్య, సాంకేతికవిద్య, శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక కార్యక్రమాలు.

(10) భారీ గ్రామ పరిశ్రమలు, లఘు పరిశ్రమలు, చేనేత పరిశ్రమ, పట్టు పరిశ్రమ చేరి వృత్తులు.

(11) ఆర్థిక వనరులు.

(12) అంతర్జాతీయ వాణిజ్య వృద్ధి.

1964 మార్చి ప్లానింగ్ కమిషన్ తమ తుది నివేదికలను అందజేయగలరనుకొంటున్నారు.

అమెరికా బ్రిటన్‌లలో రష్యా గూఢచారులు

మరికొన్ని ఉదంతాలు బయటపడే సూచన

వాషింగ్టన్, జులై 4: అమెరికా బ్రిటన్‌లలో రష్యా గూఢచారులను గురించి మరికొన్ని కొత్త ఉదంతాలు బయటకు రాగల్సన్న వార్తలను ఉభయదేశాలలో అధికారులు ఖండిస్తున్నా, బ్రిటన్‌లో ఈ గూఢచారి రహస్య వ్యవహారాలను పురస్కరించుకొని కొన్ని అరెస్టులు జరగబోవున్న పదంతులు ప్రబలంగా విన్పిస్తున్నాయి.

అమెరికా, బ్రిటన్‌ల రహస్య గూఢచార పరిశోధకశాఖ: కలిసి కట్టుగా పనిచేస్తున్నయూ, రష్యన్ గూఢచారులుగా అనుమానం బడుతున్నవారిని గురించి ఒకరికి దగ్గరిస్సమాచారాన్ని ఒకరికి అందేలు కుంటున్నారని సూచనా ఈ సందర్భంలో వెలువడుతున్నది.

గూఢచారులని అనుమానించ బడుతున్నవారిని అరెస్టుచేసి వారిపై ఎఫ్. బి. ఐ. ఖాతా పుస్తకాలను అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెనెడీ విన్న ఒక ప్రకటనలో తెలిపారు. దీనితో ఈ వ్యవహారంలో ఏవో కొత్త అంశాలు, కొత్త రహస్యాలు బయటపడనున్నాయనే భావం అభిజ్ఞవర్గాలలో అధికమైపోయింది.

బ్రిటన్‌లో పిల్బీ ఉదంతంతర్వాత, స్పీడర్‌లో వెస్టర్ స్ట్రీమ్ ఉదంతం వల్ల అమెరికా సైనిక రహస్యాలు కొన్నింటిని గురించిన సమాచారాలు పూర్తిగా తెలుసుకోవటంలో లోపం చిల్లుపడుతున్నట్లు పత్రికలు వ్రాశాయి.

హెన్రీ ★ ★ కార్ల్ ఆండర్సన్



వడకలో నేనే రాకుమారుణ్ణి!

నాకంటె ముందు పోయాడే వీరయ్య... ఏదో విమానశబ్దం వినిపిస్తున్నది

అబ్బే చాలా ఎత్తుగా వేగంగా నన్ను దాటిపోతున్నది. నా వెనుక్కు...వెనుక్కు...పోతున్నది.

వెనుకకుకూడా చూడాంటే వీరయ్య పంట్లాం బెల్టు ఒక్కటే శరణం!!

లడక్ రక్షణసన్నాహాల్లో అమెరికా విమానాలపాత్ర

చైనా ఇంకో దండయాత్రచేస్తే దెబ్బతీయగలమని సైన్యం విశ్వాసం

న్యూఢిల్లీ, జులై 5: లడక్ ప్రాంతంపై చైనా ఇంకో దండయాత్రచేస్తే ఏతంలో అక్కడి మన సరిహద్దులను గట్టిగాసంరక్షించగలస్థితిలో మన సైన్యాలు ఇప్పుడు వున్నాయి. పూర్వపు ఇబ్బందులన్నీ ఇప్పుడు పూర్తిగా తొలగింపబడినాయి.

ఇప్పుడు అక్కడ ఈ పరిస్థితి ఏర్పడటానికి ముఖ్యంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి

(1) అమెరికా విమానబలం తూర్పు 322 వ డివిజన్ లంథక్ ప్రాంతానికి సైన్యాన్ని, ఆయుధాలను, ఆహారపు తిండి కొరకు కావలసిన సర్వ సామగ్రులను, శరవేగంగా చేరవేస్తున్నది. భారతదేశ ఉత్తర సరిహద్దుల రక్షణకు ఈ విమానబలం ఇప్పుడు ఎంతగానో తోడ్పడుతుంది.

(2) భారత విమానబలంవారు గూర్ఖా కొత్త విమానాలను సంపాదించుకొని తమ బలాన్ని పెంపొందించుకున్నారు. ఈ విమానాలు ఇప్పుడు పర్వతాలపైన పరిమితంగా వున్నా, ఎటువంటి కష్టస్థితిలోనైనా సరే, తమ సామర్థ్యాన్ని గట్టిగా వినియోగించే సన్నద్ధం విమానదళాధికారులకు కల్గింది.

(3) శ్రీనగర్-లేహ్‌ల్లో ఇప్పుడు రాత్రి పగలు అమువగా ఉయార్కైంది. ఇందువల్ల ఈ రోడ్లమీద రవాణాకు అధిక అవకాశం నిర్మితమైంది. అలాగే అక్కడ రవాణా సౌకర్యాలు అభివృద్ధి నిమిత్తంలో చేయవలసింది ఇంకా చాలా వున్నదన్ని సైనికాధికారులు తెలియజేస్తున్నారు.

పరిస్థితులు తమకిందంగా మారడం వల్ల ఈసారి చైనా దండయాత్ర చేస్తే ఆదేశం సైన్యాన్ని గట్టిగా నిర్వరించగలమన్న ఆత్మవిశ్వాసం సైనికవర్గాలలో అధికమైంది

దేశార్థిక అభివృద్ధి

కర్నూలుసభలో మంత్రి గురుమూర్తి ప్రసంగం

కర్నూలు, జులై 4: దేశంలోని ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సామ్యవాద సమాజ నిర్మాణంలో ముఖ్యంగా ముందడుగేది జాతీయకరణ; రెండవది ప్రణాళికలు, అని కార్మిక రవాణాశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి అన్నారు.

కర్నూలుజిల్లాలోని బన్నూరు జాతీయకరణ వక్తలర్పణగా గతశనివారం అక్కడ ఆల్ ఇండియా రేడియో విద్యార్థులకు ఐ పి ఆర్ సభలో మాట్లాడుతూ, ఆంధ్రప్రాంతంలో బన్నూరు జాతీయీకరణ కొంచెము దెబ్బతినిందని రవాణా మంత్రి తెలియజేశారు. ఆయన ఇంకా ఇలా అన్నారు

"కర్నూలుజిల్లాలో బన్నూరు జాతీయకరణ నిర్మాణంలో (పరిరక్షణలేకపోయాయి. కారణమేమంటే కర్నూలు జిల్లా ప్రజలు బన్నూరు జాతీయకరణను వ్యతిరేకించడమే గాకుండా కాకినాడ హైకోర్టు, మద్రాసుహైకోర్టు లకు చెందిన తీర్పులను అవమానించి జాతీయకరణను జరిపేటట్లు చేయవలసి వచ్చింది. ఇందువల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగినవి. కర్నూలు జిల్లాలో జాతీయకరణ వల్ల ప్రజల ముఖ్యంగా చేయాలి.

అయితే ముఖ్యంగా రోడ్డు రవాణాసంస్థ కార్యక్రమాలు; నిబంధనలు గురించకుండా నడపడమే గాకుండా ప్రయాణీకులు పెరగకుండా ప్రయాణీకులకు సౌకర్యాలు కలుగజేయాలి. కర్నూలు జిల్లాలో జాతీయకరణవల్ల రాయలసీమ ముఖ్యకేంద్రాలు చిత్తూరు, కడపజిల్లాలకు కలపడమే కాకుండా, రవాణా పుతంగా ఉగ్గర ప్రారంభమై నష్టపోయిన కర్నూలు జిల్లా ప్రజలకు వేరుగా బస్సులను త్వరలో నడపవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇదివరకే జిల్లాలు రాయలసీమ జిల్లాలకు కాకుండానికి బస్సుద్వారా ప్రయాణ సౌకర్యాలు కలగజేయవలసి వస్తుంది.

ఆంధ్రప్రాంతములో బస్సుల జాతీయకరణము కొన్ని దోషాలతోనైనా (పరిరక్షించబడినాయి. కారణమేమంటే కర్నూలు జిల్లా ప్రజలు బస్సు జాతీయకరణను వ్యతిరేకించడమే గాకుండా హైకోర్టు, మద్రాసుహైకోర్టు లకు చెందిన తీర్పులను అవమానించి జాతీయకరణను జరిపేటట్లు చేయవలసి వచ్చింది. ఇందువల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగినవి. కర్నూలు జిల్లాలో జాతీయకరణవల్ల ప్రజల ముఖ్యంగా చేయాలి.

అయితే ముఖ్యంగా రోడ్డు రవాణాసంస్థ కార్యక్రమాలు; నిబంధనలు గురించకుండా నడపడమే గాకుండా ప్రయాణీకులు పెరగకుండా ప్రయాణీకులకు సౌకర్యాలు కలుగజేయాలి. కర్నూలు జిల్లాలో జాతీయకరణవల్ల రాయలసీమ ముఖ్యకేంద్రాలు చిత్తూరు, కడపజిల్లాలకు కలపడమే గాకుండా రవాణా పుతంగా ఉగ్గర ప్రారంభమై నష్టపోయిన కర్నూలు జిల్లా ప్రజలకు వేరుగా బస్సులను త్వరలో నడపవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇదివరకే జిల్లాలు రాయలసీమ జిల్లాలకు కాకుండానికి బస్సుద్వారా ప్రయాణ సౌకర్యాలు కలు

వాటికన్ సిటీ: 6-వ పోప్‌పాల్‌తో 36 నిమిషాలసేపు శ్రీ కెనెడి జూన్ 2 తేదీన సంభాషించారు. పోప్ మాటలు శ్రద్ధగా ఆలకిస్తున్నారు. —యు. పి. ఐ.]

ఆగస్టు 9, 10 తేదీలలో ఎ. ఐ. సి. సి. సమావేశం

కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయం: ఆంధ్ర వ్యవహారాలపై శ్రీ శాస్త్రి పరిశీలన

న్యూఢిల్లీ, జులై 5: ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో సంభవించిన ఓటమిపై చర్చించే నిమిత్తం అఖిలభారత కాంగ్రెస్ సంఘ ప్రత్యేక సమావేశం ఆగస్టు 9, 10 తేదీలలో యిక్కడ నిర్వహించేందుకు కాంగ్రెస్ కార్యవర్గం నేడు జరిపిన అత్యవసర సమావేశంలో తీర్మానించింది.

ఏ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశం జరగాలని ఏడెనిమిదిమంది సభ్యులు కోరారు. ఉప ఎన్నికలలో కాంగ్రెస్ వైఫల్యం గురించి దర్యాప్తు జరిపేందుకై పదకొండుమంది సభ్యులతో ఒక సంఘాన్ని అప్పుడు నియమించదగునని కూడా పేరు సూచించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఐనలో జరిగిన కార్యవర్గ అత్యవసర సమావేశంలో ఏ.ఐ.సి.సి. స్థానిక సభ్యులు, దేశీయాంగమంత్రి శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం న్యూఢిల్లీ కొత్త ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ సయాజీరావుతో కూడా కార్యవర్గం చర్చించింది. ఆ ఎన్నిక నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశం జూలై 12 వ తేదీన జరుగుతున్నది. [illegible] ఆఫీసర్ శ్రీ తులీదాస్‌జాధవ్ (మాజీ ఎం.పి. సభ్యుడు) స్థానే మరొకరిని [illegible] అవసరం లేదని కార్యవర్గం తీర్మానించింది. కాంగ్రెస్ కార్యవర్గం గత సెప్టెంబరులో శ్రీ జాధవ్‌ను నియమించింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌వ్యవస్థ ఎన్నికల వివాదాలను కార్యవర్గం తంకూన శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి పరిష్కరించడానికి అధికారమివ్వాలి.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ఈ సందర్భంగా నిన్న సిక్కిమ్‌కు వచ్చారు.

కార్యదర్శి ఆదేశం

న్యూఢిల్లీ, జులై 5: కాంగ్రెస్‌వ్యవస్థకు కలిగించిన ఎన్నికలు జరుగుతున్నకాలంలో ఎవ్వరిపై నా క్రమశిక్షణ చర్య తీసుకోరాదనే సంప్రదాయాన్ని పాటించవలసిందని ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘాలకు అఖిల భారత కాంగ్రెస్ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రికి సర్క్యులర్‌లు పంపారు.

పార్టీ క్రమశిక్షణ నియమావళి ప్రకారం, సస్పెండ్ చేసే అధికారం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులకేవున్నదని సర్క్యులర్ పేర్కొన్నది. అయితే ఎన్నికల ఉధృతి సమయంలో జోక్యం చేసుకొంటున్నారనే అనుమానపు చాయలైనా రాకూడదని సంపాయించింది.

నెల్లూరు పురపాలక సంఘం ఉపఎన్నిక

మహమ్మద్ ఇబ్రహీం ఎన్నిక

నెల్లూరు, జూలై 7: మొన్న జరిగిన ఉప ఎన్నికలో 23 వ వార్డునుండి మహమ్మద్ ఇబ్రహీం సాహెబ్ నెల్లూరు పురపాలక సంఘం సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీ ఇబ్రహీంకు 1032 ఓట్లు, వీరితో పోటీచేసిన మహమ్మద్ ఇస్మయిల్ సాహెబ్‌కు 117 ఓట్లు వచ్చాయి. చెల్లనిఓటు ఒకటి వుంది. ఈ వార్డులో మొత్తము 1358 ఓటర్లున్నారు.

శ్రీ మహబూబ్‌ఖాన్ మృతితో జరిగిన ఉపఎన్నికలో ఇప్పుడు గెలిచిన శ్రీ మహమ్మద్ ఇబ్రహీం వారి అల్లుడే. ఎన్నిక వలితము వెలువడిన తరువాత జరిగిన వుత్సవములో శ్రీయుతులు వి. సుబ్బారాయుడు, దాసు, కొలందవేలు, కరీంసాహెబ్‌గార్లు పాల్గొన్నారు. కీర్తిశేషులు మహబూబ్‌ఖాన్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు.

(స్వ. వి.)

రష్యానుంచి ఎక్కువ రవాణా విమానాలు

భారత విమానబలం ఆసక్తి

న్యూఢిల్లీ, జులై, 5: రష్యానుంచి ఇప్పటికంటే ఎక్కువగా రవాణా విమానాలను, హెలికాప్టర్‌లను సంపాయించాలని భారత విమానబలం ఆలోచిస్తున్నది.

ఇప్పుడు మాస్కోకు బయలుదేరుతున్న శ్రీ భూతలింగం బృందంలో, ఇందు నిమిత్తం ఎయిర్ కమ్మడోర్ మూల్‌గావ్‌కర్‌ను పంపిస్తున్నారు. ఆ మూల్‌గావ్‌కర్ భూతలింగం బృందంలో సభ్యుడుగానే వెడతారు.

రష్యాలో ఆయన భారత దేశానికి కావలసిన అంతనోవ్—12, ఎం. ఐ—4 రకంరవాణా విమానాలు, హెలికాప్టర్లు సరఫరాను గూర్చి మంతనాలు సాగించగలరని తెలియవస్తున్నది.

అంతేగాక, ఎం. ఐ. జి. కర్మాగారాన్ని గూర్చి గూడా మంతనాలు జరుగుతాయి.

సోవియట్ నిపుణులు ఇప్పుడు ఈ ప్రాజెక్టు నివేదికను తయారు చేస్తున్నారు.

వాగన్లు లేక కొబ్బరి కాయల బస్తాలు నిల్వ

రాజమండ్రి, కాకినాడ రైల్వే స్టేషన్లలో ఏళ్లతరబడి పడివుంటున్న దుస్థితి

మంత్రి శ్రీ బలరామరెడ్డికి వర్తకుల విజ్ఞప్తి.

(స్వకీయ విలేఖరి)

మండపేట, జూలై 4: వేగనుల నన్నయి లేనందున వేలకొలది కొబ్బరికాయల బస్తాలు రాజమండ్రి, కాకినాడ రైల్వేస్టేషన్లలో ఏళ్లతరబడి పడివుంటున్నాయనీ; మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బొంబాయి, మహారాష్ట్ర, బిహార్, బెంగాలు రాష్ట్రాలకు కొబ్బరి ఎగుమతి అవడంద్వారా రైతుకు గిట్టుబాటుధర లభించవచ్చునని; గనుక రోజుకు రాజమండ్రి స్టేషన్‌నుంచి 5, కాకినాడ స్టేషన్‌నుంచి 3 వేగన్లనన్నయికై ఏర్పాటు చేయించవలసినదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ఎ. బలరామరెడ్డికి కోనసీమ కొబ్బరి ఎగుమతిదారుల సంఘంవారు విజ్ఞప్తి చేశారు.

గత ఆదివారం మంత్రి శ్రీ బలరామరెడ్డి అంబాజీపేటకువచ్చిన సందర్భంగా పై సంఘాధ్యక్షుడు శ్రీ గరిమెళ్ల సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ నిట్టాల సూరన్న మంత్రిగారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అందులో—కొబ్బరి వంటకు ఆగస్టునెలలో కోనసీమలో రైతులకు కొబ్బరిపనటయందు ఎక్కువ ఆసక్తి కలిగేలా చేయుటకు తగిన సౌకర్యాలు కల్పించాలనీ, కొబ్బరి ఎగుమతికి తగిన అవకాశాలు లేకపోవుటవల్ల సరైనధర లభించడములేదనీ, ఏటా ఇక్కడినుంచి 8 లేక 9 కోట్లవరకు వివిధ రకాల కొబ్బరికాయలు దేశంలోని పలు ప్రాంతాలకు ఎగుమతి చేయబడుతున్నాయని వివరించారు."

మంత్రిగారివెంట శ్రీ మంతెన వెంకట సూర్యనుబ్బారాబు, శ్రీ వయనాల నాగేశ్వరరావు (ఎం.ఎల్.ఎ), నగర పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బోళ్ల సత్యనారాయణమూర్తి వున్నారు. అంబాజీపేటకు రాగానే మంత్రి ప్రభృతులకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ గోకరపు జగన్మోహనరావు, ఆర్. డి. శ్రీ పిన్నకోట వేంకటేశ్వరరావు, శ్రీ నడింపల్లి రామభద్రరాజు స్వాగతం చెప్పారు. గ్రామ పంచాయతీ తరఫున శ్రీ జగన్మోహనరావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

రైతుకు గిట్టుబాటు ధరలకై కొత్త చట్టం

మంత్రి శ్రీ బలరామరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు: "ప్రస్తుతం రైతుకు గిట్టుబాటు ధరలేదు. గత రెండేండ్లలో వ్యవసాయ ఖర్చులు 15 శాతం పెరిగాయి. ధరపెచ్చలేదు. ధరపెచ్చింపుకై కేంద్రంతో సంప్రతించాము. పారు పం 4 శాతం మాత్రమే పెంచారు. రైతుకు గిట్టుబాటు ధరలేదే వ్యవసాయం గిట్టదు. సరైన ధర లేనిమూలాన చాలాప్రాంతాలలో వరిసంట మానివేసి ఇతర రకాలసంటలకు ఎగబడుతున్నారు. ధర పెంపు దలకై కేంద్రముతో మాట్లాడటముద్వారా కృషి చేస్తూనేవున్నాము. ఎన్నో శాసనసభ సమావేశములో సంయోజిత (ఇంటెగ్రేటెడ్) మార్కెట్ చట్టమును ప్రవేశపెట్టనున్నాము. ఆ చట్టము అమలు జరిగినవాడు రైతుకు గిట్టుబాటు ధర లభ్యమవవచ్చని విశ్వసిస్తున్నాము.

అధికాహారోత్పత్తి సాధ్యమయిననాడే ఇతర రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుంది. తూర్పు గోదావరిజిల్లాలో 2 లక్షల ఎకరాలలో సాంద్ర వ్యవసాయపథకం అమలుచేయాలనుకుంటున్నాము. కూరగాయలతోటలు, డైరీఫారాలు అభివృద్ధిపరచుకోవాలి. కౌలుమీద గర్భోత్పత్తి కేంద్రాలద్వారా ఉత్తమజాతి పశువులను అభివృద్ధిపరచుకోవాలి. వ్యవసాయ శాఖోద్యోగులను అభివృద్ధి యనను సమన్వయం చేసుకొని ఏకీభావంతో మెలగినవారే వ్యవసాయాభివృద్ధి జరుగుతుంది. అక్టోబర్‌లోగాని, నవంబర్‌లోగాని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రారంభ మవవచ్చు."

తరువాత మంత్రి శ్రీ బలరామరెడ్డి అక్కడి కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. అంబాజీపేటనుండి కాకినాడకు కొబ్బరి విత్తనపు కేంద్రాన్ని తరలించారనీ, పరిశోధనా కేంద్ర మున్నతరువాత విత్తనపు కేంద్రముకూడా వుండాలనీ, గనుక మరల అంబాజీపేటలో విత్తనపు కేంద్రము ఏర్పాటుకై అధికారులు వెంటనే చర్యలీసుకోవాలని శ్రీ నడింపల్లి రామభద్రరాజు కోరారు: మంత్రి మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతాలకు కొబ్బరితోటల విభకం విస్తరింపజేయాలనే దృష్టితో విత్తనపు కేంద్రము అచ్చటికి తరలించారని తెలిసిందనీ, అయితే ఇక్కడ విత్తనపు కేంద్రమునుంచి, అచ్చట మరొకటి ఏర్పాటు చేసినట్లయితే బాగుండేదని అన్నారు. కొన్నికోట్ల వ్యయంతో పరిశోధనాకేంద్రము పనిచేస్తూ, ఎకరానికి 5 వేల కొబ్బరికాయల వంటను సాధించడము చాలా పోస్సాస్పదంగా వున్నదనీ, గనుక అధికారులు ఎక్కువవంటను పండించే రైతులను తరచు సంప్రదిస్తూ పరిశోధనా కృషిని సాగించాలని మంత్రి శ్రీ బలరామరెడ్డి ఉద్బోధించారని హెచ్చరించారు.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్

మీరు ఎప్పుడు వీనుకోవాలి?

■ వాటర్‌బరీస్ [illegible] తాతలు, పిల్లలకు, పెద్దవారికి [illegible] సంవత్సరములో అన్ని కాలములలో... నిధానము చేయబడిన సాధారణమైన [illegible]

■ ఎక్కువగా [illegible] వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ ఆరోగ్యమును, నిద్రపట్టు ముఖ్యావసరమైన ఇతర [illegible] వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ ఆరోగ్యవంతులు పిల్లలు మరియు పెద్దలు [illegible]

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్

వాట్నర్-బేంబర్గ్ పార్మాస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలతో యు. ఎస్. ఎ లో స్థాపితము)

వాడులాటలు

పార్లమెంట్ కాంగ్రెసు పార్టీసభ్యుల కోర్కె

న్యూఢిల్లీ, జులై 5: ఉన్నతపదవులలో వున్న కొందరు కాంగ్రెస్‌సభ్యులు తమ సహచరులపైనా, కాంగ్రెస్ విధానాలపైనా తీవ్రలోపణలుచేస్తున్నందున వారిపై త్వరితంగా గట్టి చర్యలు తీసుకోవలసిందని కాంగ్రెస్ కార్యవర్గాన్ని పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీసభ్యులు పదిమంది నేడుకోరారు. వానిలో పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ కూడా కలరు.

ఉన్నతపదవులలోవున్న కాంగ్రెస్‌వారు ఒకరినొకరుదుయ్యబట్టుతూ పత్రికలలో ప్రకటనలు చెయ్యడం 1951 ఏప్రిల్ ఎనిమిదవతేదీనాటి కాంగ్రెస్ కార్యవర్తిత్మానికి విరుద్ధమని వారొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కేరళ కాంగ్రెస్‌వారులో పచ్చిన అభిప్రాయభేదాలను వారు దృష్టిలోపెట్టుకొని అట్టి ప్రకటన చేసివుంటారని భావిస్తున్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad 42703